ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephone : 74212, 74343

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా రు.పై.	పోస్టుద్వారా రు.పై.
ఒక మాసానికి	5-50	6-25
మూడు మాసాలకు	16-50	18-25
ఆరు మాసాలకు	32-25	36-50
సంవత్సరానికి	64-50	73-00

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి", పో.బా. నెం. 712, విజయవాడ-10

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122885

శ్రీ చిగురుపాటి పిచ్చయ్య మెమోరియల్
ద్వితీయ ఆంధ్ర రాష్ట్ర ఎన్నికల సందేశములు
మంత్రిపాలెం - దివితాలూకా - కృష్ణాజిల్లా
ఒంటెద్దు, జతలు - ఇనుకలో బరువు లాగుట పూటీ-బండి లాగుట స్వారీ సందేశములు ది. 15-2-73 న ప్రారంభించబడును జాక్‌పాట్ కూడా గలదు. కావున రైతు సోదరులంతా ఈ కార్యక్రమములో ఉత్సాహముగా పాల్గొని జయప్రదము చేయగోరుచున్నాము. స్థాలు పాటలు 25-2-73 న సాయంత్రం 3 గంటలకు జరుగును
ఇట్లు, ఆహ్వాన సంఘం.
ప్రెసిడెంటు : చిగురుపాటి దశరథరామయ్య | నిర్వహణ :
సెక్రటరీ : చిగురుపాటి కృష్ణమూర్తి | దోనెపూడి వెంకటసుబ్బయ్య

సంపుటి 13 : : సంచిక 203 | విజయవాడ, ఫిబ్రవరి 1, 1973 గురువారం | 6 పేజీలు : : 18 పైసలు Inclusive Excise Duty

విజయవాడలో వివిధ ప్రజా ప్రతినిధులతో శ్రీ శంకరగిరి చర్చలు

ప్రత్యేకరాష్ట్రం ఒక్కటే ప్రజలను సంతృప్తిపరచగలదని మాజీ మంత్రుల స్పష్టీకరణ

కేంద్రం జాప్యం చేస్తే రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ దెబ్బతినగలదని ఉపాధ్యాయ, యువజన ప్రతినిధివర్గాల హెచ్చరిక

ఆంధ్రలో పరిస్థితిపై పార్లమెంటుకు నివేదిక సమర్పించగలనని రాష్ట్రపతి కుమారుని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జనవరి 31—

ప్రత్యేకాంధ్ర రాష్ట్రంకోసం జరుగుతున్న ఆందోళనలో విభిన్నవర్గాల అభిప్రాయాలను తెలుసుకొనడానికి తాను ఇక్కడకు వచ్చానని, ఈ ఆందోళనపై తన అంచనాను ఫిబ్రవరి 19 వ తేదీన ప్రారంభంకానున్న పార్లమెంటుకు తెలియజేయగలనని పార్లమెంటు సభ్యుడు శ్రీ శంకరగిరి నే డిక్కడ చెప్పారు.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు మాత్రమే ఆంధ్రప్రజలను సంతృప్తిపరచగలదని శ్రీ శంకరగిరిని కలుసుకొన్న మాజీ మంత్రులు శ్రీ మూర్తిరాజు, శ్రీ చల్లా సుబ్బారాయుడు, శ్రీ కిలారు గోపాలనాయుడు స్పష్టంచేశారు.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం జాప్యంచేస్తే ఆంధ్ర ప్రాంతంలో కాంగ్రెసు పార్టీ దెబ్బతినగలదని శ్రీ శంకరగిరిని కలుసుకొన్న ఉపాధ్యాయ, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు వివరించారు.

నేటి మధ్యాహ్నం శ్రీ గిరి ఇక్కడకు రాగానే కెనాల్ గెస్ట్‌హౌస్‌లో పత్రికలవారితో మాట్లాడుతూ ప్రధాని ఆదేశంపైగాని, మరొకరి ఆదేశంపైగాని తాను ఈ పర్యటనను రాలేదని స్పష్టంచేశారు. తనకు తానుగానే ఇక్కడకు వచ్చానని ఆయన అన్నారు.

రాష్ట్రపతిగాని, ప్రధానిగాని ఇక్కడి పరిస్థితిపై తన అంచనాను కోరిన పక్షంలో తెలియజేయగలనని శ్రీ శంకరగిరి చెప్పారు.

ఆంధ్ర ప్రాంతంలో పరిస్థితిపై మీ అభిప్రాయం ఏమిటి? అని ప్రశ్నించగా తన ప్రస్తుత పర్యటన పూర్తి అయ్యేవరకు తాను ఏమీ చెప్పజాలనని శ్రీ శంకరగిరి చెప్పారు.

రాష్ట్రంలో సాధారణ పరిస్థితి నెలకొనాలని రాష్ట్రపతి విజ్ఞప్తి చేసిన తర్వాత దాన్ని గురించి ఎవరు మాట్లాడినా రాష్ట్రపతిపట్ల అమర్యాద కాగలదని శ్రీ శంకర గిరి చెప్పారు.

ఆందోళనను విరమించి, సాధారణ పరిస్థితి నెలకొన్న పక్షంలో ప్రత్యేకాంధ్ర ఏర్పడితేమోనన్న భయం ప్రజలలో కలదని ఒక విలేకరి పేర్కొనగా "ఇది ప్రజాస్వామ్య"మని శ్రీ గిరి సమాధానం చెప్పారు కాని అంతకుమించి వివరించలేదు.

ఆంధ్ర ప్రజలకు ప్రధాని వ్యతిరేకి కారని, శాంతియుత వాతావరణంలో అన్ని సమస్యలను గురించి చర్చించవచ్చునని శ్రీ శంకరగిరి అన్నారు.

విజయవాడలో ఘన స్వాగతం

తాను విజయవాడలో ప్రవేశించగానే తనకు హృదయపూర్వక స్వాగతం లభించిందని శ్రీ గిరి అన్నారు. తాను విజయం సాధించినట్టు భావిస్తున్నానని ఆయన అన్నారు.

శ్రీ శంకరగిరి గెస్టుహౌస్‌కు రావడానికి ముందు తనకడుర్గ దేవాలయాన్ని సందర్శించి పూజ చేశారు.

పలువురు ప్రజాప్రతినిధుల చర్చలు

ఉపాధ్యాయ సంఘం తరపున శ్రీ కొల్లూరి కోటేశ్వరరావు, టీచర్స్ గిల్డు తరపున శ్రీ వై. వెంకటరత్నం: శ్రీ టి. వెంకటేశ్వరరావు ఇక్కడ శ్రీ శంకరగిరిని కలుసుకొని మాట్లాడారు.

నరసింహారావు మంత్రివర్గం రాజీనామా చేసేముందు గన్నవరం శాసన సభ్యురాలు శ్రీమతి ఎరిజడిత్ సరోజినీ ఆనంద్ బాయ్‌కు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. విజయవాడలో ఆమె నిర్వహిస్తున్న పాఠశాలకు నష్టపరిహారంగా [illegible] లక్షల రూపాయలను మంజూరుచేస్తూ ఉత్తరువు జారీచేయడాన్ని గురించి వివరించారు.

వెంటనే ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించాలని కూడా వారు కోరారు.

విజయవాడ సిటీ యూత్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఇంద్ర మోహన్‌రెడ్డి, కాకాని బ్రిగేడ్ అధ్యక్షుడు శ్రీ అలపాటి

(మిగతా 3 వ పేజీలో)



విజయవాడ రేడియోస్టేషన్‌కు చెందిన వ్యాన్ నంబూరు సమీపంలో దగ్ధమైనప్పటి చిత్రం

విజయవాడ రేడియో స్టేషన్‌నుంచి ప్రసార కార్యక్రమాల బంద్

బుధవారంనాడు ఉధృతంగా వందలాది ప్రదర్శకుల పికెటింగ్ : కొంతసేపు ఉద్రిక్తత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 31—కడచిన కొంతకాలంగా విజయవాడలో ఆకాశవాణి కేంద్రం వద్ద జరుగుతున్న పికెటింగ్ నేడు మరింత ఉధృతంగా కొనసాగింది. నేటి మధ్యాహ్నంనుంచి "వివిధ భారతి" ప్రసారాలు నిలిచిపోయాయి. విజయవాడ "ఎ" ప్రసారాలు కూడా హైదరాబాదునుంచి రిలే తీసుకుని మాత్రమే కొనసాగుతున్నాయి.

పికెటింగ్ చేయడానికి నేడు పరిసర గ్రామాలనుంచి కూడా స్త్రీలు వచ్చారు. మొత్తం కొన్ని వందలమంది పికెటింగ్‌లో పాల్గొన్నారు.

కేంద్రం లోపల రాత్రింబగళ్లు భోజనాదికాలు కూడా లేకుండా పనిచేస్తున్న కొద్దిమంది ఉద్యోగులు కూడా బయటికి వచ్చి వేయాలని ప్రదర్శకులు పట్టుబట్టారు. ఎలా పుడు లోపల ప్రవేశించి ఫ్యూజ్ తసివేశారు. లేబిల్స్ త్రెంచివేశారు. దానితో వివిధ భారతి ప్రసారాలకు ఆటంకం కలిగింది.

నేటి సాయంత్రం ఆకాశవాణి పరిసరాలలో వందలకొద్దుపై కొంతసేపు రాకపోకలకు కూడా అవరోధం కలిగింది. కొంతసేపు ఆ ప్రాంతమంతా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఆతర్వాత స్టేషన్ స్టూడియోలలో వున్న మిగిలిన కొద్దిపాటి సిబ్బంది కూడా బయటికి వచ్చివేయడంతో ఉద్రిక్తతతగ్గింది. ప్రదర్శకులు ప్రశాంతంగా వెళ్ళిపోయారు. విజయవాడ "ఎ" ఛానల్‌లో హైదరాబాదునుంచి రిలే కార్యక్రమాలు వినిపిస్తున్నప్పటికి స్థానిక కార్యక్రమాలన్నీ ఆగిపోయాయి.

వందరు కొద్దుపై ఆకాశవాణికి సమీపంలో గల టెలిఫోన్ డాక్సు గత రాత్రి దగ్ధమైంది. దానితో రేడియో స్టేషన్‌కు మాత్రమే కాక, ఆ పరిసరాలలోని టెలిఫోను సౌకర్యాలన్నీ పనిచేయనైనాయి.

నిరవధికంగా పికెటింగ్‌కు నిర్ణయం

విజయవాడ, జనవరి 31 — ఇక్కడి ఆకాశవాణి కేంద్రం ముందు నేడు కూడా ఆంధ్రోద్యమకారులు నిరసన ప్రదర్శనలను జరుపుతూ పికెటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

నేడు తెలతెలవారుతుండగానే మెడికల్ విద్యార్థులు అయిదుగురి ఆధ్వర్యాన వచ్చి పికెటింగ్ జరిపి అరెస్టయారు.

రెండవజట్టుగా ఇంజనీరింగ్ విద్యార్థుల సంఘానికి చెందిన 15మందివచ్చి పికెటింగ్ జరిపి అరెస్టయారు.

మూడు నాలుగవ జట్టుగా ఎనికేపాడు ప్రసారంపాడునుంచి ప్రత్యేకంగా బస్సులలో 140మంది స్త్రీలు, పురుషులు, విద్యార్థినీ విద్యార్థులు కంకిపాడు సమితి ఉపాధ్యక్షులు శ్రీ కోనేరు వెంకట కృష్ణారావు నాయకత్వానవచ్చి రేడియో స్టేషన్ మీద జై ఆంధ్ర పతాకాన్ని ప్రతిష్ఠించి, పికెటింగ్ జరిపారు.

ఎనికేపాడునుంచి 'ఆంధ్రసేన' తరపున ప్రెసిడెంటు శ్రీ కె.వి. రమణరావు, శ్రీయుతులు మాదు శ్రీరామమూర్తి, అనపనపల్లి రాజేంద్రప్రసాద్, కోనేరు జోషి, ఎస్. ఎన్. కృష్ణ అధ్వర్యాన 40 మంది, శ్రీమతులు కొనేరు అన్నపూర్ణమ్మ, జిపురనేని మాణిక్యమ్మ, యలమంచిలి లేబీ పరోజిని నాయకత్వాన 60 మంది మహిళలు వచ్చి ఈ పికెటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రసాదంపాడు గ్రామ కార్యాచరణ సంఘం తరపున శ్రీమతులు కొమ్మా విజయలక్ష్మి, రాజమ్మ నాయకత్వాన 25 మంది మహిళలు, శ్రీ కె. ఎల్. నరసయ్య, శ్రీ ఎల్. వి. సుబ్బారావు నాయకత్వాన 15 మంది పురుషులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీమతి విజయలక్ష్మి పంచాయతీ సర్పంచ్ శ్రీ కొమ్మా వెంకటరత్నంగారి భార్య

ఆకాశవాణి—విజయవాడ కేంద్రంనుంచి మొత్తం ప్రసారాలను నిలిపివేసేవరకు పికెటింగ్‌ను నిరవధికంగా కొనసాగించడానికి ప్రదర్శకులు నిశ్చయించారు.

నిత్య మధ్యాహ్నంవరకో, సాయంత్రంవరకో పికెటింగ్ చేసి ప్రదర్శకులు అరెస్టయి వెళ్ళిపోతుంటే సాయంత్రమో, రాత్రిపూటో ఎవో న్నవు, డ్యూటీ అసిస్టు, రేడియో ఇంజనీర్లను లోపలికివంపి బయట తలుపులు బాలాలు వేస్తున్నారని తాత్కాలిక కార్యక్రమాలు యథావిధిగా ప్రసారం చేయడమో ఇతర కేంద్రాలనుంచి రిలే చేయడమో చేస్తున్నారని ఉద్యమకారులు అభిప్రాయపడ్డారు. ఈ నిర్ణయానికి వచ్చి 24 గంటలూ ప్రదర్శకులు పికెటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడానికి నిశ్చయించినట్టు తెలియవచ్చింది.

ఒక వర్కిల్ ఇన్‌స్పెక్టరు, ముగ్గురు, నలుగురు సబ్-ఇన్‌స్పెక్టర్లు, ఒక లారీడు పోలీసులు, ఎస్.సి.పి. గర్ల్ గైడ్స్ బందోబస్తును ఏర్పాటు చేశారు. పీడు కాశ, సి.ఆర్.పి.వారు మరి రెండు లారీలకు సరిపడినవారు కావలా వున్నారు.

ఇంత పోలీసు బందోబస్తు పట్టణంలో మరే ప్రభుత్వ కార్యాలయంవద్ద లేదు.

ఒక్కరోజు అయినాసరే ప్రసారాలను నిలిపివేయించవలెననే పట్టుదల ఆంధ్రోద్యమకారులలో హెచ్చుతున్నది.

"నా తొలి విజయం"

శ్రీ శంకర గిరి అభిభాషణ

విజయవాడ, జనవరి 31 — విజయవాడ వచ్చి ప్రజా ప్రతినిధులను కలుసుకొనడం తన తొలి విజయంగా భావిస్తున్నానని పార్లమెంటు సభ్యుడు శ్రీ శంకరగిరి నే డిక్కడ అన్నారు.

ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ తాను మధ్యప్రదేశ్ దత్తపుత్రుడనని, తల్లి పిలుపు విని ఆంధ్రకు వచ్చానని ఛలోక్తిగా అన్నారు.

విజయవాడ ప్రజలు తనకు హృదయపూర్వకంగా స్వాగతం చెప్పారని ఇది తన తొలి విజయమని శ్రీ శంకరగిరి చెప్పారు.

ప్రభుత్వానికి తెలంగాణా ప్రజాసమితి హెచ్చరిక

వచ్చేనెల 5వ తేదీకి రాష్ట్రవిభజన జరగాలని

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31 — ఆంధ్ర కార్యాచరణ సమితి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు ఫిబ్రవరి అయిదవ తేదీని గడువుగా నిర్ణయించినట్టుగానే, తెలంగాణా ప్రజాసమితి అదే తేదీని గడువుగా పెడుతూ, ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసింది.

ఆ రోజుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజనకు ప్రకటన చేయనిపక్షంతో ఉద్యమం తీవ్రతరం చేయగలమని ప్రజాసమితి హెచ్చరిక చేసింది.

ప్రత్యేక బాదాన్ని బలపరుస్తున్న కాంగ్రెసువాడు, ఆ రోజు తర్వాత వెంటనే కాంగ్రెసు పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

గత సాయంత్రం సులాన్ బజార్‌లో జరిగిన బహిరంగ సభలో ఈ హెచ్చరికలు చేయడం జరిగింది. సభకు సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. రఘువీరరావు అధ్యక్షత వహించారు.

ప్రజాసమితి చెయిర్మన్ ప్రభృతుల ఖండన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31 — జనవరి 26వ తేదీ అసెంబ్లీ భవనంపై తెలంగాణా పతాకాన్ని ఎగురవేయడానికి ప్రయత్నించి అరెస్టయిన తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షులు శ్రీ వి. సత్యనారాయణరెడ్డి, ఇతర నాయకులను నేడు విడుదల చేశారు.

హైదరాబాద్‌లో ఆంధ్రుల కాలనీలవద్ద పోలీస్ కాపలా

తెలంగాణాలోకూడా రాష్ట్రవిభజన ఉద్యమం ఉధృతమవుతున్న దృష్ట్యా అధికారుల చర్య

విజయవాడకు సైనిక ఉన్నతాధికారి రాక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31 — పనెప్పుడు ప్రారంభించాలని తెలంగాణా ఉద్యోగుల సంఘాల నాయకులు ఒకవైపున చర్చలు జరుపుతూ వుండగా, జంటనగరాలలో ఆంధ్రులు ఎక్కువగావున్న కాలనీలలో పరిహద్దు భద్రతా దళాలను కాపలా వుంచారు.

కల్లోలం చెలరేగుతుందన్న భయ సందేహాలు లేవని. అయితే నగరంలోని ఆంధ్రులలో విశ్వాసభావం కల్పించడంకోసం పోలీసులను నియమించడం జరిగిందని ఒక పోలీసు ఉన్నతాధికారి నేడు 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో చెప్పారు.

కొన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల వద్ద, టెలిఫోన్ ఎక్స్ఛేంజీలు, తంతి తపాలా కార్యాలయాలవంటి ప్రధానమైన కేంద్రాల వద్ద పరిహద్దు భద్రతా దళాలను నియమించారు.

ఇదిఇలావుండగా పూనాలోని సదరన్ రేంజి జనరల్ ఆఫీసర్ కమాండింగ్ లెఫ్టినెంట్ జనరల్ శ్రీతేజ్‌సింగ్ నేడిక్కడికి వచ్చారు. గవర్నరు పంపాదాసు శ్రీ హెచ్. సి. కిరీన్‌తో అర్ధగంటసేపు చర్చలు జరిపారు. తరువాత వీరితో సిటీ పోలీస్ కమిషనర్, ప్రధానకార్యదర్శి, మరి కొందరు ఉన్నతాధికారులు కూడా చర్చలు జరిపారు.

సైనికాధికారి వెంటనే సైనికదళ విమానంలో విజయవాడ వెళ్ళి, మధ్యాహ్నానికి తిరిగి ఇక్కడకు వచ్చారు.

ఆంధ్ర ప్రాంతంలో సైనికదళాల నియామకం గురించి ఆయన విజయవాడలో బ్రిగేడియర్ రామదాస్‌తో చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది.

ప్రస్తుతం శ్రీకాకుళం, తూర్పుగోదావరి, కడప జిల్లాలలో తప్ప మిగిలిన ఆంధ్ర రాయలసీమ జిల్లాలన్నింటిలో సైనికదళాలు వున్నాయి.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమ రెండవఘట్టం

ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభించాలని సంఘర్ష్ సమితి నిర్ణయం

హైదరాబాద్, జనవరి 31— ఆంధ్రప్రదేశ్ విభజన కోరికను ఫిబ్రవరి 15లోగా అంగీకరించకపోతే ప్రత్యేక తెలంగాణా ఉద్యమ రెండవ ఘట్టాన్ని ప్రారంభించాలని జనసంఘ కూడా తెలంగాణా సంఘర్ష్ సమితి ఉద్దేశిస్తున్నది.

ఉద్యమ రెండవ ఘట్టంలో కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలవద్ద పికెటింగ్, ధర్నా లు, ఎన్నుల నిరాకరణ కార్యక్రమాలు వుంటాయని సంఘర్ష్ సమితి కన్వీనర్ శ్రీ ఎ. లక్ష్మీనారాయణ చెప్పారు. సమితి నిర్ణయాన్ని అయిన పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

మొత్తం కార్యక్రమాన్ని ఫిబ్రవరి రెండున సమితి సదస్సులో నిర్ణయిస్తారు.

పరిశ్రమలలో విద్యుత్ వినియోగం

బోర్డు కార్యదర్శి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31 — ప్రభుత్వం కొన్ని తర్యలు తీసుకొనడంచే విద్యుత్ వర [illegible] పరిశ్రమలు [illegible] విద్యుత్‌ను వినియోగించుకో [illegible] విద్యుత్ మండలి కార్యదర్శి శ్రీ [illegible] ఒక ప్రకటన చేశారు.

అయినా పారిశ్రామిక సంస్థలు, తదితర వినియోగదారులు గతంలో వినియోగించిన తగ్గింపు మేరకు విద్యుత్తును ఉపయోగించుకోవాలని ప్రకటనలో సూచించారు.

హౌరా-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రద్దు

కలకత్తా, జనవరి 31— తిరిగి సంవత్సరాలు ఇచ్చేవరకు అప్, డౌన్ హౌరా—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను రద్దుచేసినట్టు ఇక్కడ ఆగ్నేయ రైల్వే విడుదల చేసిన ప్రకటన వల్ల తెలుస్తున్నది.

తిరుమల ఎక్స్‌ప్రెస్

తిరుపతి ప్రకటించేవరకు విజయవాడ, తిరుపతి మధ్య తిరుమల ఎక్స్‌ప్రెస్‌నుకూడా రద్దుచేసినట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటన వల్ల తెలుస్తున్నది.

రాష్ట్రపతి గిరి బొంబాయి రాక

బొంబాయి జనవరి 31— బొంబాయిలో అయిదు రోజుల పర్యటనకు భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి విన్న ఇక్కడకు వచ్చి సమ్మతం మనస్వాగతం లభించింది.

బొంబాయిలో ఆయనకు మహారాష్ట్ర గవర్నర్ అలియవర్ జంగ్, ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ ఎదురుకుని స్వాగతం చెప్పారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ శంకరగిరితో విజయవాడలో శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, విద్యార్థులు చర్చిస్తున్నప్పటి ఫొటో

మే నెలలో ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణ

ఫిబ్రవరి 10 నాటికి కాలేజీలకు హాజరు కావలసిందిగా విద్యార్థులకు ప్రభుత్వం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31— ఉద్యమం మూలంగా విద్యార్థులు ఇబ్బంది చెందిన కారణాన విద్యాసంవత్సరం దెబ్బతిన కుండా కాపాడే నిమిత్తం ఇంటర్మీడియెట్ పరీక్షలను వచ్చే మార్చిలో జరుగుతూ మే లో నిర్వహించాలని నే డిక్కడ జరిగిన ఇంటర్మీడియెట్ బోర్డు సమావేశం నిశ్చయించింది.

ఫిబ్రవరి తరవ తేదీలోగా ఇంటర్మీడియెట్ విద్యార్థులు కళాశాలకు తిరిగి హాజరైతే సిలబస్ పూర్తిచేయడానికి వీలవుతుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో ఇంటర్మీడియెట్ విద్యార్థులకు విజ్ఞప్తి చేసింది.

కాలేజీలకు లేకుండా చూసేందుకు ప్రాక్టికల్ పరీక్షలను ఫిబ్రవరిలో నిర్వహించాలనికూడా ఇంటర్మీడియెట్ బోర్డు నిర్ణయించింది.

1973 ఫిబ్రవరి 1 గురువారం
శ్రీ పరీదావి నామ సంవత్సరం పుష్య బహుళ త్రయోదశి
త్రయోదశి: మ॥ 12–41 పూర్వాషాఢ: రా॥ 4–19
వర్జ్యం: రా॥ 12–33 నుంచి 2–38 వరకు

* * * *

1973 ఫిబ్రవరి 2 శుక్రవారం
శ్రీ పరీదావి నామ సంవత్సరం పుష్య బహుళ చతుర్దశి
చతుర్దశి: మ॥ 2–03 ఉత్తరాషాఢ: సా॥ 6–07
వర్జ్యం: రా॥ 10–20 నుంచి 12–01 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

విద్యార్థులకు విజ్ఞప్తి

రాష్ట్ర విభజనోద్యమాన్ని రాజకీయ పక్షాలు, రాజకీయవాదులు స్వప్రయోజనాలకై వినియోగించుకొంటున్నట్టు ఆంధ్ర ప్రాంతం విద్యార్థులకు గట్టి అనుమానం తగిలినట్టు తోస్తున్నది. లేకపోతే, వారు మొన్న, తెనాలిలో అయిదు వేల సంఖ్యలో సమావేశమై "ఇట్టి పని జరగరాదు సుమీ!" అని హెచ్చరించడం జరిగేది కాదు.

అన్ని దేశాలలో, అన్ని తరాలలో విద్యార్థులలో యౌవనోత్సాహం సహజంగా నే వుంటుంది. ఏదైనా ఒక లక్ష్యం తమను ప్రేరేపించినప్పుడు త్యాగాలకు, కష్టాలకు వారు సన్నద్ధపడతారు కూడా. ఈ గుణగణాలు విద్యార్థులలో లేకపోతే, సంఘంలో మార్పు లేదు, సమాజానికి పురోగతి లేదు.

అయితే, అన్ని కాలాలలో, అన్ని తరాలలో విద్యార్థులను రాజకీయ పక్షాలు, రాజకీయవాదులు స్వప్రయోజనాలకు వినియోగించుకొనడం కొనసాగుతూనే వున్నది. ఇందుకు భిన్నంగా ఇప్పుడు జరగగలదని ఆంధ్ర విద్యార్థులు భావిస్తే అది కేవలం భ్రమ అని తెలుసుకొనడానికి వారికి మరెంతోకాలం పట్టదు.

"రాష్ట్ర విభజనోద్యమాన్ని ప్రారంభించింది మేమే" అని తెనాలి సభలో కొందరు విద్యార్థులు ఉద్ఘాటించారు. ఇది నిజమే. వారు ప్రారంభించిన ఉద్యమం బలపడుతున్నట్టు తోచినందుకు దానిలో రాజకీయవాదులు ప్రవేశించారు. కేవలం ప్రవేశించడమే కాదు, గట్టిగా తిష్ఠవేశారు. ఇప్పుడు పైదొలగమన్నా, వారు తొలగరు. స్వప్రయోజనాలకు ఉద్యమాన్ని వినియోగించుకోవలదన్నా, ఆ పని వారు చేయబోరు.

ఇందుకు మారుగా ఉద్యమాన్ని తీవ్రతరం చేయవలసిందిగా రాజకీయవాదులు ప్రోత్సహిస్తారు. సరిగా ఈనాడు వారిలో కొందరు ఇంతే చేస్తున్నారు కూడా.

1969 లో తెలంగాణాలో విభజనోద్యమం చెలరేగినప్పుడు దానిలో ఎందరు విద్యార్థులు ఎన్ని త్యాగాలను చేయలేదు? అప్పుడు ప్రాణత్యాగం చేసినవారిలో అత్యధిక సంఖ్యాకులు విద్యార్థులే కాగా, రాజకీయ నాయకులు ఒక్కరైనా వున్నారా? ప్రస్తుతపు విభజనోద్యమం సందర్భంలో సయితం దాదాపు ఇంతే జరగడం లేదా?

పైగా, అప్పుడు చదువులను నిర్లక్ష్యం చేసిన ఫలితం కొన్ని ప్రముఖ వాణిజ్యసంస్థల వారు "ఉద్యోగ ప్రకటనల" సందర్భంలో "ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థులు అర్జీలను పెట్టుకోనక్కరలేదు" అనే షరతును తగిలించడం, మరి కొంతకాలంపాటు ఆంధ్ర ప్రాంతం విద్యార్థులు తమ సమ్మెను కొనసాగిస్తే, ఇకముందు వెలువడగల ఇట్టి ప్రకటనలలో "ఆంధ్ర యూనివర్శిటీ, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ విద్యార్థులు అర్జీలను పెట్టుకోనక్కరలేదు" అనే షరతు ప్రత్యక్షం కావచ్చు.

విద్యార్థులపట్ల మా కున్న ప్రేమాభిమానాలను మేము ప్రత్యేకించి విపరించనక్కరలేదు. ఇదేవిధంగా ఉపాధ్యాయులపట్ల మాకున్న ప్రేమ గౌరవాలను సందర్భం విపరించనక్కరలేదు. వారి సమస్యలను అర్థం చేసుకొనడానికి, అవసరం వచ్చినప్పుడు వారి పరిష్కారానికి మేము సర్వదా సన్నద్ధతను చూపుతున్నాము. కొన్ని నెలల క్రితం మెడికల్ కాలేజీ విద్యార్థులు న్యాయమైన కొన్ని కోర్కెలను గురించి సమ్మె జరిపినప్పుడు వారిని గట్టిగా బలపరచిన పత్రిక "ఆంధ్రజ్యోతి" మాత్రమే అని మేము ఇప్పుడు జ్ఞాపకం చేయనక్కరలేదు.

విద్యార్థుల, ఉపాధ్యాయుల యోగక్షేమాలను ఇంతగా మేము వాంఛిస్తాము కనుకనే విద్యా సంస్థల బహిష్కరణను మరి విరమించవలసిన సమయం వచ్చినట్టు మేము వారికి విజ్ఞప్తి చేయగోరుతున్నాము. తమ గతానుభవాన్ని పురస్కరించుకుని తెలంగాణా విద్యార్థులు ఈసారి మెలకువగా సంచరిస్తున్నారు. ఇదే మెలకువను ఆంధ్రప్రాంతం విద్యార్థులు కూడా చూపరేకపోతే, నష్టపడేది తామే; ఈనాడు తమను మరింతగా కష్టాలకు, త్యాగాలకు పురికొల్పుతున్న రాజకీయవాదులు కాదు.

"దౌర్జన్య చర్యలను విసర్జించండి"

రాజమండ్రి పౌరులకు జిల్లా అధికారుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జనవరి 31— సీమాంధ్ర, దౌర్జన్య చర్యలను విసర్జించాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ సయీద్ హైదర్ రిజా, పోలీసు సూపరింటెండెంటు శ్రీ జి. హనుమంతనాయుడు రాజమండ్రి పౌరులకు విజ్ఞప్తి చేశారు.

పట్టణంలో ఆందోళనకారులు పెక్కు మిల్క్ బూత్‌లను తగులబెట్టారని, ప్రజల కోసం ప్రజలు వాటిని బహూకరించారని, అవి ప్రభుత్వ ఆస్తులు కానీ లేదా "మిల్క్ బూత్‌లు" కానీ కావని వారు ఇక్కడ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.

శాంతి భద్రతలను పరిరక్షించడంలో ప్రజలు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

మృతవీరుల సంస్మరణ దినం

కర్నూలులో

కర్నూలు, జనవరి 31— మృతవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 26 న ఇక్కడ ఎన్. జి. ఓ. ల హాలు వద్ద జరిగిన బహిరంగ సభకు జిల్లా ఎన్.జి.ఓ. ల సంఘ కార్యదర్శి శ్రీ కాశీవిశ్వనాథం అధ్యక్షత వహించారు.

సభలో పట్టణ కార్యాచరణ సమితి అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు కె. ఇ. మాదన్న (ఎం. ఎల్. సి.) కె. వి. చలపతిరావు, శ్రీ కె. బి. శేషయ్య, శ్రీ పాలాది రామయ్య, శ్రీ చిరంజీవి ప్రసంగిస్తూ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఇటీవల జరిగిన పోలీసు కాల్పులలో మృతి చెందిన వారి పట్ల సంతాపం ప్రకటించారు.

సభలో ప్రత్యేక ఆంధ్రోద్యమంలో పాల్గొంటూ ప్రత్యేక రాష్ట్రంకోసం ప్రాణత్యాగం చేసిన మృతవీరులకు జోహార్లు అర్పిస్తూ తీర్మానంచేశారు.

సభకుముందు పట్టణంలో కొనసాగిన మౌన ప్రదర్శనలో పాల్గొన్నవారు నల్ల బ్యాడ్జీలను ధరించారు.

26 న కర్నూలు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు. జిల్లాలోని ప్రొద్దుటూరు, పత్తికొండ, నంద్యాల, కోయిలకుంట్ల, ఆళ్ళగడ్డ, నంది కొట్కూరు తాలూకాలలో పూర్తి బంద్ జరిగింది. కర్నూలు జిల్లాలో తెలంగాణా ప్రాంతం నుంచి వచ్చే ఆర్. టి. సి. బస్సులు మినహా అన్ని రూట్ల బస్సులు ఈ నెల 14 నుండి నడవడంలేదు.

నర్సాపురంలో 10 మంది అరెస్టు

పోలీసు బృందంపై దాడి సందర్భంగా

నర్సాపురం, జనవరి 31— ఈనెల 19, 20 తేదీలలో పాలకొల్లు, నర్సాపురం పట్టణాలలో ఒక పోలీసు బృందంపై దాడి జరిపారన్న ఆరోపణపై నర్సాపురం, పాలకొల్లు పట్టణాలకు చెందిన శ్రీయుతులు షేక్ అబ్బాస్ అలి, తిరుపతి వెంకట్రామారావు, బొమ్మిరపు పిల్లిబిలి బాలరావు, పీడగం పైడయ్య బి. రామకృష్ణ, నిదం వెంకటసత్యనారాయణ బి. ప్రభాకర్ కుమార్, బి. బలరామమూర్తి, వానపల్లి రాజారావులను పోలీసులు నిన్న ఉదయం అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిని న్యాయస్థానం నిర్బంధంలో వుంచారు.

అరెస్టయిన నిలి బాలరావు వద్దనుండి లైసెన్సులేని ఒక తుపాకిని కూడా పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

బాలరావు తరపున దాఖలు అయిన బెయిల్ పిటిషన్‌ను చీఫ్‌స్ట్రేట్ త్రోసిపుచ్చారు.

"అమెరికా, రష్యాల మైత్రికి పారిస్ సంధి దోహదకారి"

సోవియెట్ కమ్యూనిస్టునాయకుడు బ్రెజ్నెవ్ వ్యాఖ్య

మాస్కో, జనవరి 31— వియత్నాం శాంతిసంధి అమెరికా–రష్యాల సంబంధాలపై అనుకూల ప్రభావం కలుగజేస్తుందని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బ్రెజ్నెవ్ నిన్న ప్రకటించారు.

అమెరికాతో రష్యా సంబంధాలు వియత్నాంలో యుద్ధవిరమణపై బాగా ఆధారపడి వుంటాయని బ్రెజ్నెవ్ కడదిన నెల స్పష్టం చేసినదానికి, వియత్నాం శాంతి సంధి పట్ల తృప్తి, ఇది దేశాల సంబంధాలపట్ల ఆశను వ్యక్తంచేస్తూ నిన్న చేసిన ప్రకటనకు ఏమీ సంబంధంలేదు.

ఉత్తర వియత్నాం విదేశాంగ మంత్రి నెగెన్ డ్యుయెన్‌కు క్రెమ్లిన్‌లో విందుచేస్తూ ఆయన ఇలా అన్నారు.

"ఉద్రిక్తతలు పడిలి, భద్రత పెరిగి ప్రపంచ శాంతి పటిష్టం కావడానికి ఇప్పుడు అవకాశాలు వున్నాయి. ఇండోచైనా యుద్ధంలో ఏదో ఒక విధంగా ఇదు కొన్న దేశాల మధ్య సంబంధాలకు వియత్నాంలో కుదిరిన రాజకీయ ఒప్పందం దోహదం చేయగలదని ఆశించవచ్చును."

వియత్నాంలో జరిగిన చర్చలలో హానోయ్ ప్రతినిధి అయిన లీడక్ థోతో క్రెమిన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచంలో ఉద్రిక్తత తగ్గిపోవడం అన్నది శాంతి సంధిలోని సూత్రాలను పాటించడంపై ఆధారపడివుందని అన్నాడు.

ఉత్తర వియత్నాం డిప్యూటీ ప్రధాని నెగెన్ డ్యుయెన్ నిన్న ఇక్కడకు పారిస్ నుంచి వచ్చారు.

వియత్నాం శాంతిసంధి హానోయ్ ప్రజలకు విజయమని ఆయన అనినట్టు టాస్ ప్రకటించింది.

ట్రిన్ వ్యాఖ్య

పారిస్, జనవరి 31— దక్షిణ వియత్నాం ప్రజలు, వారి ప్రతినిధులైన విప్లవప్రభుత్వ సభ్యులు జరిపే పోరాటాన్ని హానోయ్ సమర్థిస్తూనే వుంటుందని శ్రీ ట్రిన్ పారిస్‌లో అన్నాడు.

శాంతి తెచ్చిన విధ్వంసం

థాన్‌ఫోన్ అనేది కుగ్రామం. గ్రామస్థులందరు కడదిన శనివారంనాడు యుద్ధ విరమణను ఆనందంతో జరుపుకొన్నారు.

అయితే పోరాటంలో అందరు చనిపోగా ఇక ఆ గ్రామంలో ఇక మిగిలింది 2500 మందిమాత్రమే. ఇదిశాంతితెచ్చినవిధ్వంసం.

సంధి ఉల్లంఘనపట్ల సంఘం ఆందోళన

సైగాన్, జనవరి 31— అంతర్జాతీయ శాంతిపరిరక్షణ, పర్యవేక్షక సంఘంసభ్యులు శాంతి సంధి ఉల్లంఘనవల్ల విచారం వ్యక్తంచేసింది.

ఆగు రక్షణ, రవాణా సౌకర్యాలు లేనందువల్ల పరిశీలకుల కార్యక్రమం ఇంకా ప్రారంభించలేదు.

ఈ అవ్యవస్థను తొలగించుకొని పని నిర్వహణను కొనసాగించవలసిందిగా సంఘం కేవలం సభ్యులకు కోరింది.

సైగాన్ ప్రెసిడెంట్‌తో స్పియర్ అగ్నూ చర్చలు

సైగాన్, జనవరి 31— అమెరికా ఉపాధ్యక్షుడు స్పియర్ అగ్నూ నిన్న దక్షిణ వియత్నాం ప్రెసిడెంట్ నెగెన్ థాన్‌థియూతో సంప్రతింపులు ప్రారంభించారు.

రెండు దేశాలమధ్య శాంతికి గల ప్రతిబంధకాలు తొలగిపోతాయన్న విశ్వాసం ఈ సంప్రతింపులలో వ్యక్తమైంది.

ఉత్తర వియత్నాం ఎప్పటి ప్రభుత్వం, సైగాన్ ప్రభుత్వం ప్రతినిధులు మొన్న శనివారం నాడు శాంతి సంధి ఉల్లంఘనకు బాధ్యులు మీరంటే మీరని ఆరోపణలు చేసుకొన్నారు.

కిసింజర్‌తో సైగాన్ ట్రాన్‌వాన్‌లామ్ భేటీ

దక్షిణ వియత్నాం విదేశాంగ మంత్రి ట్రాన్‌వాన్‌లామ్ ప్రెసిడెంట్ నిక్సన్‌కి, ఆయన సలహాదారు కిసింజర్‌కు నిన్న వైట్‌హౌస్‌లో 45 నిమిషాలసేపు చర్చలు జరిపారు.

అమెరికా, దక్షిణ వియత్నామ్‌ల మధ్య యుద్ధానంతరం కూడా సంబంధాలు కొనసాగించే సమస్యపై చర్చలు జరిగినాయి.

అమెరికన్ సేనల ఉపసంహరణ

సైగాన్, జనవరి 31— వియత్నాం నుంచి అమెరికన్ సేనల ఉపసంహరణ కార్యక్రమంలో కడపటిది అయిన అమెరికన్ ఫయిటరు బాంబరు గ్రూప్ ఉపసంహరణ వేగంగా జరుగుతున్నది.

శాంతి సంధి ప్రకారం మార్చి 28వ తేదీనాటికి సేనల ఉపసంహరణ పూర్తికావాలన్న లక్ష్యం మేరకు ఈపని జరుగుతున్నట్టు అమెరికన్ సైనిక కార్యాలయం నేడు ప్రకటించింది.

లావోస్‌లో యుద్ధవిరమణకు సంధి

న్యూఢిల్లీ, జనవరి 31— లావోస్‌లో యుద్ధ విరమణకు లావోస్ ప్రభుత్వం ముసాయిదా ఒప్పందాన్ని తయారుచేసి పాథెట్ లావోకు సమర్పించినట్టు ఆస్ట్రేలియా రేడియో ప్రకటించింది.

ఆ ముసాయిదాలో విదేశ దళాలను పూర్తిగా ఉపసంహరింపజేయాలన్న షరతు వుండే. దానితోపాటు యుద్ధ ఖైదీల విడుదల జరగాలి.

లావోస్ ప్రధాని ఢిల్లీనుంచి బ్యాంకాక్ ఆగమనం

బ్యాంకాక్, జనవరి 31— లావోస్ ప్రధాని సౌవన్నపూమా నిన్న ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చారు.

వియత్నాం శాంతి సంధి అనంతరం లావోస్‌లో పరిస్థితిపై థాయ్ నాయకులతో మూడు రోజులపాటు చర్చలకై ఆయన వచ్చాడు.

రోజంతా పోరాటం

సైగాన్, జనవరి 31— ఇటు శాంతి పర్యవేక్షక బృందం వడుతూ లేస్తూ నానా యాతనపడి కార్యక్రమాలను ప్రారంభించడానికి ప్రయత్నిస్తూ వుంటే అటు యుద్ధ విరమణ జరిగినట్టు ప్రకటితమైన రెండవ రోజు అంతా పోరాటం జరుగుతూనే వుంది.

యుద్ధ విరమణ జరిగినట్టు ప్రకటన వెలువడినప్పుడు చేయిదాటిపోయిన అయిదు ప్రధాన రహదారులలో నాల్గు తిరిగి తమ వశమైనట్టు దక్షిణ వియత్నాం ప్రకటించింది.

సైగాన్‌పై జాతీయ విముక్తి సంస్థ ఆరోపణ

హాంగ్‌కాంగ్, జనవరి 31—

యుద్ధ విరమణ ఒప్పందాన్ని దక్షిణ వియత్నాం కొనాలనే ఉల్లంఘిస్తున్నదని, నాల్గు దేశాల సంయుక్త సైనికాధికారుల సమావేశానికి విప్లవ ప్రభుత్వం, ఉత్తర వియత్నాం ప్రతినిధులను హాజరుకానీయకుండా విరోధిస్తున్నదని ఆరోపించింది.

పర్యవేక్షక సంఘం 26 న సమావేశం

పారిస్, జనవరి 31— ఫిబ్రవరి 26 వ తేదీన పారిస్‌లో వియత్నాం శాంతి పరిరక్షణ, పర్యవేక్షక సంఘం సమావేశమవుతుందని ఇక్కడ దౌత్యవర్గాలు పేర్కొన్నాయి.

కొత్తప్రతిపాదనలతో హీత్ వాషింగ్టన్ పయనం

లండన్, జనవరి 31— పశ్చిమాసియాలో శాంతి సాధనకు కొత్త ప్రతిపాదనలతో బ్రిటిష్ ప్రధాని ఎడ్వర్డ్ హీత్ నిన్న ఇక్కడనుంచి ప్రెసిడెంటు నిక్సన్‌ను కలుసుకొనడానికి వాషింగ్టన్ వెళ్ళారు.

ఆయనతోబాటు బ్రిటిషు విదేశాంగమంత్రి హ్యూమ్‌కూడా వెళ్ళారు.

"ఉద్యమాన్ని శాంతియుతంగా నిర్వహించాలి"

శ్రీ బసిరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31— ప్రత్యేక ఆంధ్రోద్యమాన్ని అహింసాయుతంగా, శాంతియుతంగా నిర్వహించాలని మాజీ మంత్రి, ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి ఉపాధ్యక్షుడు శ్రీ బసిరెడ్డి నిన్న సాయంత్రం ఇక్కడ విజ్ఞప్తిచేశారు.

దౌర్జన్య చర్యలకు దిగితే ఉద్యమమే దెబ్బ తినగలదని ఆయన హెచ్చరించారు.

జంటనగరాల ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి ఏకగ్రీవ నిన్న సాయంత్రం విజయనగర కాలనీ బాయిస్ సభలో శ్రీ బసిరెడ్డి ప్రసంగిస్తూ, యువకులు ఉద్రేకంతో ప్రాణనష్టం చేసుకోకూడదని, రైళ్ళను, బస్సులను, తదితర ఆస్తిని నష్టపరిచరూడదని పదే పదే విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ రేదాం దశరథరామిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

ఆంధ్ర ఉద్యోగులకోసం, విద్యార్థుల కోసం పాగిస్తున్న ఈ ఉద్యమంలో అందరు పాల్గొనాలని శ్రీ బసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

పన్నెమ్మె చేస్తున్న ఎన్. జి. ఓ. లను ఆదుకొనడానికి ఆంధ్ర బ్యాంకి నుంచి ఎదిలక్షల రూపాయల ఋణం తీసికొనడానికి సంప్రతింపులు జరుపుతున్నామని, అందుకు రిజర్వు బ్యాంకు కూడా అంగీకరించిందని శ్రీ బసిరెడ్డి వెల్లడించారు.

జంట నగరాలలోని ఎన్. జి. ఓ. ల కోసం గుంటూరు నుంచి పంపిన 60 వేల రూపాయలు రెండు రోజులు క్రితమే అందాయి.

ఆ డబ్బును మొట్టమొదట క్రింది ఉద్యోగులకోసం క్రమంగా పై ఉద్యోగులకు పద్ధతి జరుగుతుందని శ్రీ బసిరెడ్డి అన్నారు.

సుప్రీంకోర్టు ముల్కీ రూల్స్‌పై ఇచ్చిన తీర్పు తర్వాతనుంచి ఇంతవరకు రాజకీయంగా జరిగిన పరిణామాలను శ్రీ బసిరెడ్డి వివరించారు.

ఈ దిగువ పేర్కొన్నవారు సమితి కార్యకర్తలుగా ఎన్నికైనారు:

అధ్యక్షుడు శ్రీ ఇ. బలరామిరెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీ గద్దె విష్ణుమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీ నంబూరి దూర్వాసమహర్షి, సభ్యులు: శ్రీ అడుసుమిల్లి సీతారామారావు, శ్రీ బి. సి. హెచ్. రంగారెడ్డి, శ్రీ కె. హరి శ్చంద్రరెడ్డి, శ్రీ ఎం. సుబ్బారావు, శ్రీమతి కనకదుర్గాదేవి.

విజయవాడలో విద్యుచ్ఛక్తి కోత

పారిశ్రామికుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 31— విద్యుచ్ఛక్తి సరఫరాలో కోత విధించిన దృష్ట్యా ఇక్కడ పారిశ్రామికులు తీవ్రమైన నష్టాలకు లోనవుతున్నారు.

ప్రస్తుతం వ్యవసాయం, నిత్య వినియోగ సరాల పరిస్థితి మేరకే విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తున్నారు.

పరిశ్రమలకు రెస్టింగ్, నీటి సరఫరాకు మాత్రమే విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తున్నారు.

కొన్ని పరిశ్రమలనుంచి వ్యూహాలను ఉద్యోగులు తీసుకువెళ్ళిపోయినట్టు ఆరోపణలు వినవస్తున్నాయి.

ఈ విషయాన్ని విద్యుచ్ఛక్తి శాఖ స్థానిక ఉన్నతాధికారి దృష్టికి తీసుకురాగా, మొత్తం పరిస్థితి ఒకటి, రెండు రోజులలోనే మెరుగు పడిగలదని, పారిశ్రామికులు ఆందోళన చెందనవసరం లేదని హామీ ఇచ్చారు.

వార్ధాలోని గాంధీ కుటీర్‌లో జాతిపిత వర్ధంతి

వార్ధా, జనవరి 31— జాతిపిత మహాత్మా గాంధీ, దాదాపు రెండు దశాబ్దాలు పైగా ప్రధాన కేంద్రంగా వుండిన గాంధీ కుటీర్‌కు నిన్న జనం ప్రవాహంగా వచ్చివెళ్ళారు.

గాంధీజీకి ఇష్టమైన "రామ్ ధున్", "వైష్ణవ జనతా" ఆలపించడంతో నిన్నటి కార్యక్రమం మొదలైంది.

పుదుచ్చేరి ప్రభుత్వం 1970 మే 20 వ తేదీనుంచి సాంకేతిక ఉపాధ్యాయులు, ప్రాంతీయ భాషా అధ్యాపకుల జీతాల స్కేల్స్‌ను దాదాపు రెట్టింపుమేరకు పెంచుతూ ఉత్తరువు చేసింది.

'ధరల పెరుగుదలకు ఆహార దాన్యాల కొరత కారణం'

కేంద్రమంత్రి శ్రీ వై. బి. చవాన్ ప్రకటన

పార్టీ కార్యక్రమాల అమలుకు రాష్ట్రాలలో సమన్వయ కమిటీలు వుండాలని డాక్టర్ శర్మ సూచన

న్యూఢిల్లీ, జనవరి 31— ఆహార ధాన్యాలను సాధ్యమైనంత ఎక్కువగా సేకరించడం ద్వారా మాత్రమే ధరల స్థిరీకరణ సాధ్యమని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఉద్ఘాటించారు.

పార్టీ కార్యక్రమాల అమలులో రాష్ట్ర ప్రభుత్వాలకు, పి. సి. సి. లకు మధ్య పూర్తి సమన్వయం అవసరమని కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ చెప్పారు.

ఇక్కడవున్న కాంగ్రెసు నాయకుల సమావేశంలో ధరల పరిస్థితి, నిరుద్యోగ సమస్యలగురించి చర్చిస్తూంటగా శ్రీ చవాన్ తోక్కం చేసుకుని ధరల పెరుగుదలకు ప్రధాన కారణం ఆహార దాన్యాల కొరతేనని అన్నారు.

బఫర్ పంటలో 45 లక్షల టన్నుల ఆహార దాన్యాలను సేకరించాలన్నది లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 17 లక్షల టన్నులు మాత్రమే సేకరించడం పట్ల అయన విచారం వ్యక్తం చేశారు.

ఆహారధాన్యాల సేకరణలో సముచిత పాత్ర నిర్వహించడం ద్వారా ప్రభుత్వానికి తోడ్పడాలని పార్టీ కార్యకర్తలను శ్రీ చవాన్ కోరారు.

ఇటీవల కురిసిన వర్షాలగురించి ప్రస్తావిస్తూ రాబోయే పంట్ల ప్రోత్సాహకరంగా వుండాలదన్న ఆశాభావాన్ని అయన వ్యక్తపరిచారు.

నిరుద్యోగ సమస్యను గురించి ప్రస్తావిస్తూ ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం గైకొంటున్న చర్యలను గురించి ప్రజలకు పార్టీ కార్యకర్తలు వివరించాలని కోరారు.

రానున్న ఆయిల్సీడ్స్‌లోను నిరుద్యోగులైన యువకులను దాదాపు మూడు కోట్ల ఉద్యోగాలు సృష్టించాలని సంకల్పించినట్టు అయన చెప్పారు. ఇందుకు తగు ఎత్తుగడలు రూపొందించామని, అందుకు డబ్బు కూడా కేటాయించడం జరిగిందని శ్రీ చవాన్ వెల్లడించారు.

గ్రామీణ ప్రజలకు ఉద్యోగాలు ఇవ్వడానికి గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి వసతికాలను, గ్రామీణ విద్యుదీకరణ పథకాలను రూపొందించడం జరిగిందని శ్రీ చవాన్ తెలియజేశారు.

డాక్టర్ శంకర్ దయాళ్ శర్మ విజ్ఞప్తి

పార్టీ కార్యక్రమాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వాలకు, పి. సి. సి. లకు మధ్య పూర్తి సమన్వయం అవసరమని కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్‌శర్మ ఉద్ఘాటించారు.

వర్కింగ్‌కమిటి సభ్యులు, కేంద్ర మంత్రులు, పార్టీ ముఖ్యమంత్రులు, పి. సి. సి. అధ్యక్షులు హాజరైన సమావేశంలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి, పి. సి. సి. అధ్యక్షులతో, మరి కొంతమంది ప్రముఖులతో ప్రతి రాష్ట్రంలోను ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేయాలని డాక్టర్ శర్మ సూచించారు.

ఇలా ఏర్పాటుచేస్తే పార్టీలో రెండు విధాలైన అభిప్రాయాలను పరస్పరం తెలుసుకొనడానికి, పార్టీ కార్యక్రమాల అమలులో చిక్కులను తొలగించుకొనడానికి అవకాశం ఏర్పడగలదని డాక్టర్ శర్మ అన్నారు.

జాతీయ లక్ష్యాల సాధనలో కార్మికుల పాత్ర

రాష్ట్రపతి శ్రీ గిరి ఉద్బోధ

కలకత్తా, జనవరి 31— దేశీయ ఉద్యోగ సాధనలో కార్మికులు ప్రముఖ పాత్ర నిర్వహించాలని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి విజ్ఞప్తి చేశారు.

అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు 21వ మహాసభకు ఒక సందేశం పంపిస్తూ ఆయన పై విధంగా పేర్కొన్నారు.

పారిశ్రామిక సంబంధాలు మరింత మెరుగు సవరాలని ఆయన అన్నారు.

ఎఐటియుసి కార్మిక సంఘ ప్రాముఖ్యతను ప్రశంసించారు. ఈ అంశాలన్నింటినీ పరిశీలించగలదని తాను విశ్వసిస్తున్నానని రాష్ట్రపతి పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు యువజన కాంగ్రెసు ప్రతినిధివర్గం

ఫిబ్రవరి 10 వ తేదీన రాగలదట

న్యూఢిల్లీ, జనవరి 31— ఆంధ్రప్రాంతంలో జరుగుతున్న ఆందోళనలనుంచి ఉపసంహరించుకొనడంలో విద్యార్థులకు, యువజనులకు తోడ్పడే నిమిత్తం యువజన ప్రతినిధివర్గాన్ని ఆంధ్రకు పంపగలమని భారత యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ప్రియరంజన్ దాస్ మున్షీ నిన్న ఇక్కడ చెప్పారు.

అటువంటి ప్రతినిధివర్గాన్ని అదే రోజున అస్సాం కూడా పంపగలమని ఆయన అన్నారు.

వివిధ రాష్ట్రాలలో ఇటీవల ఎన్నికైన ప్రదేశ్, జిల్లా కాంగ్రెసు కమిటీలలో యువజనులకు అభివృద్ధిని ప్రాతినిధ్యం పట్ల శ్రీ మున్షీ సంతృప్తి వ్యక్తంచేశారు.

బీహార్ గవర్నర్‌గా శ్రీ ఆర్. డి. భండారీ?

న్యూఢిల్లీ, జనవరి 31— బీహార్ గవర్నర్‌గా పార్లమెంటులో సీనియర్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఆర్. డి. భండారీ నియమితులు కావచ్చు. ప్రస్తుతం బీహార్ గవర్నర్‌గావున్న శ్రీ ఐరూహాన్ కేంద్ర మంత్రివర్గంలో చేరమన్నారని, ఆ స్థానంలో శ్రీ భండారీని నియమించవచ్చునని తెలుస్తున్నది.

ఈ పదవీ స్వీకారానికి శ్రీ భండారీ అంగీకరించినట్టు కూడా తెలుస్తున్నది. ఈమార్పు ఫిబ్రవరి మొదటివారంలో జరగవచ్చు.

పొగాకు మార్కెటింగ్ బోర్డు

పార్లమెంటు వచ్చే సమావేశంలో బిల్లు ప్రతిపాదన

కలకత్తా, జనవరి 31— పొగాకు మార్కెటింగ్ బోర్డు ఏర్పాటుకు ఉద్దేశించి పార్లమెంటు వచ్చే సమావేశంలో బిల్లు ప్రతిపాదిస్తాడు.

తన మంత్రివర్గం పార్లమెంటరీ సంప్రతింపుల సంఘం సమావేశానికి అధ్యక్షత వహిస్తూ విదేశ వాణిజ్య ఉపమంత్రి శ్రీ ఎ. సి. జార్జి ఈ విషయం చెప్పారు.

అస్వస్థతగా వున్నందువల్ల విదేశ వాణిజ్య మంత్రి శ్రీ ఎ. సి. జార్జి ఈ సమావేశానికి హాజరు కాలేకపోయాడు.

పొగాకు మార్కెటింగ్ బోర్డు ఏర్పాటుచేసేలోగా ఉత్పత్తిదారులకు సహాయం చేయడానికి సాధ్యమైనంత త్వరలో ప్రభుత్వ వాణిజ్య సంస్థ పొగాకు కొనుగోలు చేయాలని కొంతమంది సభ్యులు అర్థించారు.

ప్రాంతీయ సమస్యల పరిష్కారం

ప్రజలకు కాంగ్రెసు సోషలిస్టు ఫోరమ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 31— ప్రాంతీయ, భాషాపరమైన సమస్యల పరిష్కారానికి ప్రజలు విద్యాదాత్మకమైన పద్ధతి అవలంబించాలని కాంగ్రెసు సోషలిస్టు ఫోరమ్ విజ్ఞప్తి చేసింది.

ఆ ఫోరమ్ కన్వీనర్ శ్రీ సత్‌పాల్ కపూర్ నేడిక్కడ ఒక ప్రకటనచేస్తూ, దాతీయ జీవనంలో హింసను, అరాచకాన్ని వృద్ధిచేసే ఎత్తుగడలకు తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసి వుంటుందని హెచ్చరించారు.

విజయవాడ ఆర్థిక, సాంఘిక సమస్యలనుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికి భారతదేశం శత్రువులు కుట్రపన్నుతున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

జనవాక్యం

ప్రశాంత పరిస్థితుల పునరుద్ధరణకు మార్గం

ఆంధ్రోద్యమం విషయంలో ప్రధాని, కేంద్రప్రభుత్వం, కాంగ్రెసు అధిష్ఠానవర్గములు వైఖరి విచిత్రంగాను, నియంతృత్వధోరణిగాను కనిపిస్తోంది. ఏ నిర్ణయాలు తీసుకోవాలన్నా ముందుగా శాంతియుత వాతావరణం ఏర్పడాలన్న కేంద్రం ధోరణి. రోగికి అసలు ముందు ఔషధాలందే ముందుగా అతనికి మామూలు ఆరోగ్యం పద్ధతిలాలని డాక్టరు అంటే ఉన్నంత అసంబద్ధంగా

శంకరగిరితో ప్రజా ప్రతినిధుల సంభాషణలు

(1వ పేజీ తరువాయి)

శివాజీ. నందిగామ తాలూకా యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొడ్వేశ్వరరావు, పైలవరం సమితి అధ్యక్షుడు శ్రీ కోమటి భాస్కరరావు, రుద్రపాడు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కొల్లిపాటి వీరరాఘవరావు, శాసనసభ్యుడు శ్రీ పాలడుగు వెంకటరావు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. వి. సుబ్బారావు, ఉయ్యూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కాకాని రామమోహనరావు, శాసనసభ్యుడు శ్రీ అక్కినేని భాస్కరరావు, జిల్లా ఖాదీబోర్డు కార్యదర్శి శ్రీ వెల్లంకి చక్రపాణికూడా కలుసుకున్నారు.

పి. ఆర్. పి. పోరాటయత్నాల గురించి వారు తెలియ జేశారు.

వెంటనే ప్రత్యేక రాష్ట్రం ఇవ్వకపోతే కాంగ్రెసు దెబ్బ తినగలదని వారు చెప్పారు.

పార్టీ పెంటు సభ్యుడు శ్రీ శంకర గిరి నేటి ఉదయం 7 గంటలకు హైదరాబాద్ నుంచి కారులో బయలుదేరి మధ్యాహ్నం 1.05 గంటలకు విజయవాడ కెనాల్ గెస్ట్ హౌస్‌కు చేరుకున్నారు.

ఆయన దారిలో కొన్ని చోట్ల ఆగి నప్పుడు నిరాహారదీక్ష విరమణను పరిశీలించారు. ఉదయం 10—11 గంటల మధ్య ఆయన కారును చిల్లకల్లువద్ద ఆపివేశారు. ఆయన ప్రదర్శనలను తన కారు ఎందుకు ఆపుతున్నారని అడుగగా, ఉద్యమంలో భాగంగా తాము అన్ని వాహనాలను ఆపుతున్నట్టుఆందోళనకారులు చెప్పారు.

ఆయన వెంటనే కారు ఆపివేసుకొని వెలివలికి వచ్చారు.

ప్రదర్శనలు కొన్నివేపు తర్వాత శ్రీ శంకరగిరిఅని తెలుసుకొనగానే కారులో ఆయన ప్రయాణం చేయడానికి అనుమతించారు.

శ్రీ శంకర గిరి కెనాల్ గెస్టుహౌస్ చేరిన వెంటనే జిల్లా పరిషత్ అతిథి గృహానికి వెళ్ళి, కాకాని బ్రిగేడ్ కార్యాలయం కలవడానికి, ఆయన పొరాటం పుట్టగుచ్చాలు సమర్పించారు. ఆయన తర్వాత మాజీ మంత్రి శ్రీ మూర్తిరాజుతో సంప్రతింపులు జరిపారు.

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి శ్రీ శంకర గిరిని జిల్లాపరిషత్ గెస్టుహౌస్‌లో కలుసుకొని కార్యక్రమాన్ని గురించి అడుగగా, ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకొనడానికే తాను వచ్చినట్టు, తనను ఎవరైనా కలుసుకొని అభిప్రాయాన్ని వెలిబుచ్చవచ్చునని తెలియజేశారు.

శంకరగిరితో మాజీ మంత్రుల చర్చలు

మాజీ మంత్రులు శ్రీ దళ్లా సుబ్బారాయుడు, శ్రీ కిలారి గోపాలనాయుడు, శ్రీ మూర్తిరాజు, కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, శాసనమండలి సభ్యుడు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు ప్రభృతులు నేటి మధ్యాహ్నం ఇక్కడ పార్లమెంట్ సభ్యుడు శ్రీ శంకర గిరిని కలుసుకున్నారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటుచేసే తప్ప ప్రజలకు సంతృప్తి కలగబోదని, శాసనసభ్యులుకూడా అప్పుడే సంతృప్తిచెందగలరని వారు చెప్పారు.

ప్రశాంత పరిస్థితి నెలకొనడానికి ఇట్టి చర్య అవసరమని వారు సూచించారు.

ఎంత త్వరలో రాష్ట్ర విభజన జరిగితే అంతమంచిదని వారు తెలియజేశారు.

కాంగ్రెసు పార్టీ ఆంధ్ర ప్రాంతంలో మనవలెనంటే రాష్ట్ర విభజన తప్పని పరిగా జరపాలని కూడా వారు చెప్పినట్టు తెలుస్తున్నది.

శ్రీ శంకరగిరి మాట్లాడుతూ తాను హైదరాబాద్ నుంచి వస్తున్నప్పుడు దారి మధ్యలో కొందరు గ్రామీణులను కలుసుకోవడం సంభవించిందని. వారు తమ వల్ల సుహృద్భావాన్ని ప్రకటించారని. వారు తమ కోరికల గురించి కూడా తనకు స్పష్టంగా తెలియజేశారని చెప్పినట్లు తెలుస్తున్నది.

ఆంధ్రుడైన శ్రీ శంకరగిరి ప్రజల భావాలను మన్నించి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు తోడ్పడవలసినదిగా మాజీ మంత్రులు కోరినట్లు తెలుస్తున్నది.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య స్పష్టీకరణ

వ్యవస్థ కాంగ్రెసు నాయకుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య నేడిక్కడ శంకర గిరిని కలుసుకొని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు మినహా ఏదీ ప్రజలను సంతృప్తి పరచజాలదని అన్నారు.

ఈ విషయమై అధికారపక్ష సభ్యులకాని, ప్రతిపక్షాలకాని ఎట్టి ప్రయోజనం పుంజిల్లదని శ్రీ బ్రహ్మయ్య స్పష్టం చేశారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయడం ఒక్కటే పరిష్కార మార్గమని, ఇందుకు భిన్నంగా ఎట్టి ఒప్పందాలు జరిగినా ప్రజలు అంగీకరించజాలరని ఆయన విపరించారు.

శ్రీ అక్కినేని భాస్కరరావు

ఆంధ్రలో ప్రస్తుతం జరుగుతున్న ఆందోళన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి వ్యతిరేకంగా ఆందోళనట్టిది కాదని శ్రీ శంకరగిరికి శాసనసభ్యుడు శ్రీ అక్కినేని భాస్కరరావు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఉద్యమం అభివృద్ధి తెలంగాణాలోనే జరిగింది. ఇప్పుడు ఒడిశాలో ఆంధ్ర ప్రాంతాన్ని కూడా అభివృద్ధిచేసుకోవాలని ఆంధ్రప్రజలు అభిప్రాయపడుతున్నారని శ్రీ అక్కినేని చెప్పారు ఆంధ్ర, తెలంగాణా ప్రజలు సోదరులవలె విడిపోవడం పంచదిగా తాము అభిప్రాయపడుతున్నామని ఆయన చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇప్పటి వరకు ఆంధ్రప్రజల ఎంతో సుహృద్భావంతో వున్నారని, ఇకముందు కూడా అట్టి సుహృద్భావమే చూపగలరని తాను అనుకున్నానని శ్రీ అక్కినేని చెప్పారు.

శ్రీ పాలడుగు వెంకటరావు

శాసనమండలి సభ్యుడు శ్రీ పాలడుగు వెంకటరావు శ్రీ శంకరగిరిని కలుసుకొని ఆంధ్రలో గత మూడు నెలలుగా అందోళన జరుగుతున్నప్పటికి ప్రధాని ఆంధ్రప్రాంతానికి రాకపోవడం విచారకరమని చెప్పారు.

తెలంగాణాలో ఆందోళన జరిగినప్పుడు రాత్రికి రాత్రి ప్రధాని హైదరాబాద్ సందర్శించారని, అంతకంటె పెద్దయెత్తున ఆందోళన జరుగుతున్న ఆంధ్ర ప్రాంతాన్ని ఆమె ఇప్పటివరకు సందర్శించకపోవడం విచారకరమని శ్రీ వెంకటరావు చెప్పారు.

శ్రీ చనుమోలు వెంకటరావు

ప్రత్యేకరాష్ట్రం కోసం జరుగుతున్న ఆందోళన ఆత్మ గౌరవాన్ని కాపాడుకొనడానికి ఆంధ్రులు ప్రారంభించిన పోరాటమని శ్రీ శంకరగిరిని కలుసుకొన్న శాసనసభ్యుడు శ్రీ చనుమోలు వెంకటరావు తెలియచేశారు.

ఈ విషయంలో ఎట్టి రాజీకి రావులేదని కూడా శ్రీ వెంకటరావు పేర్కొన్నారు.

రాష్ట్ర సమగ్రత కాపాడడానికి జరిగే రాజీ ప్రతిపాదన కాకాలికమైనదేకాని శాశ్వత పరిష్కారం కాబోదని రాష్ట్రంలో పరిస్థితి ప్రస్తుతం ఆ దశలో వున్నదని వీరు శ్రీ గిరికి చెప్పారు.

"స్నేహపూర్వకంగా విడిపోవడం" ఒక్కటే సమస్యకు సరైన పరిష్కారమని వీరు స్పష్టంచేశారు. ప్రజల భావాలను కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి, ప్రధానికి నిర్వందంగా తెలియజేయాలని వారు సూచించారు.

వారు వెలిబుచ్చిన అభిప్రాయాలను పూర్తిగా రాష్ట్రపతికి, ప్రధానికి తెలుపగలనని శ్రీ శంకరగిరి హామీ నిచ్చినట్టు తెలుస్తున్నది.

పైలవరంలో నిరాహారదీక్ష వహించిన శారదా మహిళామండలి సభ్యురాండ్రు

విజయవాడలో రైల్వే డివిజనల్ ఆఫీసు మూసివేత: 500 మంది పికెటింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 31— సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజనల్ కార్యాలయానికి చెందిన సిబ్బంది సుమారు రెండువేలమందిని తమవిధులను నిర్వర్తించనీయకుండా వుంచేందుకుగాను నేటి ఉదయం తొమ్మిది గంటలనుంచి సుమారు అయిదు వందలమంది పికెటింగ్ ప్రారంభించారు.

ప్రత్యేక ఆంధ్రోద్యమవాదులు సాను భూతిని ప్రకటిస్తూ డివిజనల్ కార్యాలయానికి చెందిన సిబ్బంది ఎవ్వరూ తమతమ ఆఫీసులకు వెళ్ళలేదు. పైపెచ్చు వారి స్వంత డబ్బులతో పికెటింగ్ చేసేవారికి కాఫీ, టీ, మరియు భల్లని పానీయాలు అందజేశారు.

నేడు జరుగుతున్న పికెటింగ్‌లో స్థానిక ఎన్.జి.ఓలు, సభ్యులు, విద్యార్థి సంయుక్త కార్యాచరణ సమితి సభ్యులు, విజయవాడ పౌరసమితి, ఆంధ్రసేన సభ్యులు, ఆంధ్ర యూత్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థి యువజనసమాజ్ సభ్యులు, ఫ్రెండ్స్ కల్చరల్ సెంటర్ సభ్యులు సుమారు అయిదు వందల మంది పాల్గొన్నారు.

మృతవీరులను జోహారులని సి.ఆర్.పి అశ్రుజ్యాలను అరికట్టాలని వారిని ఏట్టణం నుంచి పంపివేయాలని ప్రత్యేకాంధ్రరాష్ట్రం వెంటనే ఏర్పాటు చేయాలని, ఉద్యోగులు, విద్యార్థులు సమైక్యత వర్ధిల్లాలని పికెటింగ్‌లో పాల్గొన్నవారు నినాదాలుచేస్తూ డివిజనల్ కార్యాలయంవద్ద బైఠాయించారు.

డివిజనల్ కార్యాలయంలో వున్న డివిజనల్ సూపరింటెండెంటును కూడా బయటకు వచ్చివేయాలని నినాదాలు చేస్తున్నారు.

పికెటింగ్ చేస్తున్న మహిళల జట్టుకు శ్రీమతి పరిపూర్ణ, శ్రీమతి కాంతిమతి, జయలక్ష్మి, దూస్సి నిరందరు వివిధ కాలనీలకు చెందిన ప్రభుత్వోద్యోగులు.

వివిధ సంఘాలకు చెందిన శ్రీయుతులు గొంది అప్పారావు, ఎ. వి. భూషణ్, ఎన్. అప్పారావు, కె. రాజన్, వి. టి. ఎం. ప్రసాద్ ప్రభృతులు నేటి పికెటింగ్‌కు నాయకత్వం వహించారు.

బ్యాంకులు, పోస్టాఫీసులు మూసివేత

పట్టణంలోని వివిధ బ్యాంకులు, పోస్టాఫీసులు, రైల్వే బుకింగ్ ఆఫీసులను కూడా నేడు మూసివేశారు.

రైల్వే డివిజనల్ కార్యాలయం వద్ద జరిగే పికెటింగ్‌వద్ద సి. ఆర్. పి. విశేషంగా ఉంచి, రైల్వే ప్రొబేషన్‌బోర్డును మాత్రమే వుంచి పికెటింగ్ ప్రశాంతంగా జరిగేటట్టు చూస్తున్నామని స్టేషన్‌లో మకాంచేసున్న డి.ఎస్.పి. శ్రీ పూర్ణచంద్రరావు తెలియజేశారు.

రోడ్లు భవనాల శాఖకు చెందిన వర్క్‌షాపులుకూడా మూసివేయ బడినాయని. ఎవ్వరూ పనులకు హాజరు కావడంలేదని శ్రీ బి.ఎస్. మూర్తి తెలియజేశారు.

ఆంధ్ర పతాకావిష్కరణ

నేటి ఉదయం గవర్నరుపేట డికింగ్ హాం పోస్టాఫీసు సమీపంలో ఆంధ్ర యువ వాహిని ఆధ్వర్యాన ఏర్పాటు చేయబడిన బహిరంగ సభకు డాక్టర్ కొమ్మూరి సాంబశివరావు అధ్యక్షత వహించారు. కొలుపుల శ్రీ సాంబశివరావు జయజయ ఆంధ్ర నినాదాల మధ్య జై ఆంధ్ర పతాకాన్ని ఆవిష్కరించారు.

శ్రీ రాయపం గంగన్నపంతులు స్వాగతం చెప్పారు.

సభాధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ అవతరణ అనంతరం ఆంధ్రులకు జరిగిన అన్యాయాలను వివరించి, ప్రస్తుత పరిస్థితులలో ప్రత్యేక కాంధ్ర రాష్ట్రమొక్కటే ఆంధ్రప్రాంతాభివృద్ధికి శరణ్యమని పేర్కొన్నారు.

ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు శ్రీ బోడపరపు కృష్ణారావు ప్రస్తుత పరిస్థితులను వివరించారు.

మృతవీరుల సంస్మరణార్థం రెండు నిమిషాలు పరిశుభ్రం మౌనం పాటించారు. వీర కాకానికి ప్రత్యేకంగా జోహారులర్పించారు. ప్రత్యేకాంధ్ర కావాలని నినాదాలు చేశారు.

శ్రీ పి.వి. ఆనందరావు వందనసమర్పణ చేశారు.

రైలును పడగొట్టడానికి విఫల ప్రయత్నం

విజయవాడసమీపంలో హౌరా-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు తృటిలో ప్రమాదం తప్పిన వైనం

విజయవాడ, జనవరి 31— గతరాత్రి ఇక్కడకు సమీపంలో హౌరా—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలును పట్టాలు తప్పించడానికి విఫల ప్రయత్నం జరిగింది. రైలుఇంజన్ నిల్చింది. ఒక సీనియర్ ఇన్‌స్పెక్టర్ అప్రమత్తత వల్ల అత్యంత తీవ్రమైన విషాద సంఘటనను నివారించడం జరిగింది.

విజయవాడ, వాలేరు స్టేషన్‌లో తేలప్రోలు, పెదఅవుటపల్లి, స్టేషన్ల మధ్య ఒక సెలిపోస్ స్థంభాన్ని పెకలించి ఒక వంతెన దిగువ భాగంనుంచి రైలుమార్గంపై వుంచి, పైన పట్టువిఱతులు, పొదలు కప్పినట్టు డివిజనల్ మానేజింగ్ పెండెంట్ శ్రీ టి. శ్రీనివాసన్ పత్రికా విలేకరులకు చెప్పారు.

పిల్చింది ఇన్‌స్పెక్టర్ మిక్కిలి జాగరూకతతో అప్రమత్తంగా వ్యవహరించి రైలును నిలిపివేశారు. అప్పటికి ఇంజన్, రెండు బోగీలు సెలిపోస్ స్థంభం మీదుగా వెళ్ళినవి. రైలు హోస్‌పైప్ దెబ్బతిన్నది.

రైలుమార్గంపై అవరోధాలను తొలగించి, హోస్‌పైప్‌ను మరమ్మత్తుచేసిన తరువాత రైలు గంటన్నర ఆలస్యంగా హైదరాబాద్‌వైపు ప్రయాణం చేసింది.

స్విచ్‌మన్‌పై అభియోగం

కంగరాయకొండ రైల్వే స్టేషన్ వద్ద స్విచ్‌మన్‌ను లోపలపించి ప్రదర్శకులు క్యాబిన్‌కు నిప్పు పెట్టినట్టు తెలుస్తున్నది. పంటలను గమనించిన వాచ్‌మన్ కిటికీలో నుంచి దూకి ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. అతనికి స్వల్పంగా గాయాలు తగిలినవి, రికార్డులు తగలబడినవి.

గన్నవరం మస్తాబాద్ మధ్య ప్రత్యేకాంధ్ర ప్రదర్శకులు ఒక రైల్వే పెట్రోల్‌మన్‌ను అపహరించి. నేటి ఉదయం ఆరు గంటల వరకు నిర్బంధించారు.

గతరాత్రి ఆకివీడు, ఉండి స్టేషన్లమధ్య కొన్ని పిడిపట్టు లొలగించబడి. కొన్ని స్టీ పట్లు దగ్ధం చేయబడివుంతగా పోలీస్ గస్తీ బృందంవారు కనుగొన్నారు. ఉండి వద్ద ఒక వంతెనపై గడ్డి పోపులు పెట్టి, తగులబెట్టినట్టు తెలుస్తున్నది.

భీమవరం టౌన్ స్టేషన్ వద్ద ప్రదర్శకులు సెలిపోస్సును, రికార్డులను పర్చివేసి దగ్ధం చేశారు. రైలు ఇంజన్లలోని మంటలను ఆర్పివేశారు.

ప్రధానికి మెమొరాండం

20 మంది కాంగ్రెసు లెజిస్లేటర్ల నిర్ణయాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 31— ఆంధ్ర ప్రదేశ్ సమగ్రతవల్ల పూరి విశ్వాసంగల 20 మంది కాంగ్రెసు లెజిస్లేటర్లు సమస్య పరిష్కారానికి కొన్ని సూచనలు చేస్తూ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి ఒక మెమొరాండం సమర్పించాలని సంకల్పించారు.

వీరి సూచనలు: హైదరాబాద్‌లో విద్య, ఉద్యోగం, వైద్యసంస్థలవంటి అన్ని అంశాలలో రాష్ట్ర ప్రజలందరికీ సమానహక్కులు వుండాలి. జంటనగరాలలో వచ్చే ఆదాయాన్ని నగరం అభివృద్ధికి వినియోగించడగా మిగిలినదానిని రాష్ట్రంలోని అన్ని వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగించాలి. అన్ని రక్షణలు, ప్రత్యేకీకరణలు, సడుపాయాలకు విధించిన కాలపరిమితి 1974 మార్చి నెలాఖరునాటికి అంతంకావాలి. అప్పటికి తెలంగాణా ప్రాంతీయ సంఘం కూడా రద్దుకావాలి. తెలంగాణా సంఘం రద్దుఅయే వరకు అట్టి ప్రాంతీయ సంఘాలను ఆంధ్ర ప్రాంతానికి కూడా ఏర్పాటు చేయవచ్చు. సివిల్ అసిస్టెంట్ సర్జన్స్, జూనియర్ ఇంజనీర్ ఉద్యోగాలను ముల్కీ నిబంధనల పరిధినుంచి తొలగించాలి. ఆంధ్రలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి తగు విధులు రూపొందించాలి.

ప్రధానికి సమర్పించాలని సంకల్పించిన మెమొరాండంలోని అంశాలను శ్రీకొణ రామనాథం, నేడు పత్రికలవారికి వివరించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశానికి కొందరు లెజిస్లేటర్లు, పి. సి. సి. హోదా అధ్యక్షులు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ కూడా హాజరయారు.

ఢిల్లీకి ఒకటి రెండురోజులలో ప్రతినిధి వర్గం బయలుదేరుతుందని తెలుస్తున్నది.

ఈ మెమొరాండంపై సంతకాలుచేసిన వారిలో శ్రీ యు తులు కొణ రామనాథం, డి. రామారావు, కె. సోమేశ్వరరావు, మంథని కృష్ణారావు, అసిఫ్ పాషా, జి. వి. ఆంజనేయశర్మ, పి. వి. రమణ, ఎస్. పి. నాగిరెడ్డి, ముజ్జి తులసీదాస్, ఆర్. సీతారామయ్య, సి. హెచ్. వెంకటరత్నం, ఎం. ఎస్. వి. ప్రసాదరావు, ఎం. రామకృష్ణయ్య, టి. జియ్యర్‌దాస్, శ్రీనివాసులు ఆనందరావు, విజయరామానుజం ప్రభృతులు వున్నారు.

నందికొట్కూరు, నంద్యాల తాలూకాల రైతుల ఇబ్బందులు

రాష్ట్ర గవర్నర్‌కు మెమొరాండం సమర్పణ

హైదరాబాద్, జనవరి —31 రాష్ట్ర మాజీమంత్రి శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి శ్రీయుతులు పూల సుబ్బయ్య, జి. తిమ్మారెడ్డి, (మాజీశాసనసభ్యులు) కె నాగభూషణరావు, స్వామిరెడ్డి, ప్రభాకరరెడ్డి నాయకత్వాన కర్నూలు జిల్లా నంద్యాల, నందికొట్కూరు తాలూకాలకు చెందిన 50 మంది రైతులు ఈ నెల 27 న ఇక్కడ రాష్ట్ర గవర్నర్‌ను కలుసుకొని అయనకు సమర్పించిన ఒక మెమొరాండంలో తరెండు తాలూకాలలోని పైర్లకు కాపాడడానికి కె. సి. కెనాల్‌నుంచి అదనపు నీరు అందే కట్టు చూడాలని కోరారు.

ఈ విషయంలో వెంటనే తగు చర్యలు తీసుకొనడం జరుగుతుందని గవర్నర్ తనను కలుసుకున్న ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు.

ఈ విషయంలో సత్వర చర్య తీసుకోవలసిందని ఆయనతో సహకారాదారు శ్రీ కరీన్‌కు సూచించినట్టు తెలుస్తున్నది. శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, శ్రీ పూల సుబ్బయ్య ప్రభృతులు తర్వాత శ్రీ కరీన్‌ను కలుసుకొని నంద్యాల, నందికొట్కూరు తాలూకాలలోని రైతులు వీటికొరతవల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను వివరించారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆయన హామీ ఇచ్చారు.

కర్నూలులో 2000 మంది మహిళల ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, జనవరి 31— ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయవలసిన కోరుతూ నిన్న ఇక్కడ వట్టణ మహిళా కార్యాచరణ సంఘం పెద్ది ఊరేగింపు జరిపింది.

రెండు వేలమంది మహిళలు జై ఆంధ్ర నినాదాలు చేసుకొంటూ ఊరేగింపులో పాల్గొన్నారు.

ముగ్గురి నిర్బంధం

విషేధాజ్ఞలు ఉల్లంఘించినందుకు శ్రీ సుబ్రహ్మణ్యం, శాసీషా మార్టిన్‌లూథర్ లను మొన్న ఇక్కడ నిర్బంధంలోకి తీసుకొన్నారు.

బస్సు సర్వీసులు

కల్లోలపరిస్థితులవల్ల కర్నూలు — నంద్యాల మధ్య రద్దుచేయబడిన ఆర్.టి.సి. బస్సు సర్వీసులను మొన్నటినుంచి పునరుద్ధరించారు.

కేంద్ర ప్రభుత్వ ఆఫీసుల దూసివేత

ప్రత్యేక ఆంధ్ర ఆందోళనకారుల ఒత్తిడి పురస్కరించుకొని ఏట్టణంలోని అన్ని పోస్టాఫీసులు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను విన్న మూసివేశారు

ఏట్టణంలో రజక సంఘం, నాయీబ్రాహ్మణ సంఘం సభ్యులు ప్రత్యేకాంధ్ర కోసం రిలే నిరాహార దీక్షలు సాగిస్తున్నారు.

జంటనగరాలలో పెద్దు టెలిఫోన్‌లు పనిచేయనిస్థితి

హైదరాబాద్, జనవరి 31— అత్యవసర సర్వీసులపై విద్యుచ్ఛక్తి బోర్డు విధించిన పది శాతం విద్యుచ్ఛక్తి కోత టెలిఫోన్లు డిపార్టుమెంటుపై కూడా విధించడంవల్ల జంటనగరాలలో పెద్దు ఫోన్‌లు పనిచేయడం లేదని టెలిఫోన్సు జిల్లా మేనేజర్ శ్రీ రామారావు విలేకరులతో చెప్పారు.

ఈ విషయంలో తమ శాఖ చేయదలచిన ప్రత్యామ్నాయ ఏర్పాటును విద్యుచ్ఛక్తి బోర్డు అంగీకరించిన పక్షంలో టెలిఫోన్ వినియోగదారులకు ఆసౌకర్యం పుండకపోదని ఆయన చెప్పారు.

ఈ ప్రత్యామ్నాయ సూచన ప్రకారం టెలిఫోన్స్ డిపార్టుమెంటు మొత్తంమీద విద్యుత్ వినియోగాన్ని తగ్గించుకుంటుంది.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి జనవరి 28 వ తేదీన మాట్లాడుతూ. అధిక ధరల సమస్యను కేవలం రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే పరిష్కరించజాలదని, కేంద్రం దాన్ని జాతీయ ప్రాతిపదికపై ఎదుర్కొనాలని సూచించినట్టు పదుర్తైవార్త.

'శంకరగిరితో చర్చలు జరపడం తప్పుకాదు'

—మాజీమంత్రి శ్రీ మూర్తిరాజు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 31— రాష్ట్ర మాజీ మంత్రి శ్రీ మూర్తిరాజు నేడు ఇక్కడి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ వార్తాపెంబులు సభ్యుడు శ్రీ వి. శంకరగిరిని కలుసుకుని ఆయనతో ఆంధ్ర ప్రజలు కోరుతున్న ప్రత్యేక రాష్ట్రం కోర్కె గురించి వివరించడానికి తమకెట్టి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమాన్ని శాంతియుత పద్ధతులలో ముమ్మరంగా గావించే మార్గంలో నిర్వహించాలన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఉద్యమాన్ని శాంతియుత పద్ధతులలో కొనసాగించివుంటే పోలీసులు కాల్పులు జరపడానికిగాని, జననష్టం, ఆస్తి నష్టం సంభవించడానికి గాని అవకాశం వుండేది కాదని అన్నారు.

ఇకముందు ఈలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వుండడానికి అన్ని విధాల ప్రయత్నించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఆంధ్రోద్యమంలో పాల్గొంటున్న కాంగ్రెస్‌వాదుల గురించి ఇతర పార్టీలకు చెందిన కొందరు వ్యక్తులు చేస్తున్న విమర్శల గురించి శ్రీ మూర్తిరాజు ప్రస్తావించి అది సత్యదూరమైనదని, తనతోపాటు పదవులకు రాజీనామా ఇచ్చిన ఆంధ్ర మంత్రులు అందరు ఈ ఉద్యమానికి మొదటినుంచి సరోజంగా తోడ్పడి దానిని బలపరిచిన వారేనని. అది కారణంచే వైదొలగిన తర్వాత బహిరంగంగా ఉద్యమంలో ప్రవేశించి లక్ష్య సాధనకు కృషిచేస్తున్నారని అన్నారు.

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రంకోసం తాము కాంగ్రెస్‌వార్టితో తెగతెంపులు చేసుకోవడం కూడా జరిగిపోయిందని శ్రీ మూర్తిరాజు తెలియచేశారు. వారు కాంగ్రెసు వాదులు చిత్తశుద్ధిని, కార్యదీక్షను కించపరుస్తూ వీరు విమర్శించడం వారి మనోదౌర్బల్యాన్ని ప్రస్తుపంచేసుకొనడమే అవుతుందని ఆయన అన్నారు శాసనసభ్యత్వాలకు రాజీనామా ఇవ్వాలనికొన్ని న్యాయవాదులసంఘాలవారుచేసిన సూచన గురించి ఒక విలేకరి మాజీ మంత్రి శ్రీ మూర్తిరాజు దృష్టికి తీసుకొనిరాగా శాసనసభ్యులు తమ పదవులకు రాజీనామా ఇవ్వడంవల్ల ఆంధ్రోద్యమానికి అనవసరం లేదని అయిన వ్యక్తంచేశారు.

ఆంధ్రోద్యమాన్ని క్రమపద్ధతిలో గాంధేయ మార్గాన నిర్వహించడానికి తగు ఏర్పాట్లు జరుగుతున్నాయని అందుకు కాకాని బ్రిగేడ్ పేరిట ఏర్పాటైన స్వచ్ఛంద సేవా సంస్థను మరింత పటిష్టం చేయడానికి సత్వర చర్యలు తీసుకొంటున్నామని ఆయన చెప్పారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ నెల 26 న హైదరాబాదు గాంధీ భవన్‌లో జరిగిన కాంగ్రెసు వాదుల సమావేశంలో ద్వంగ్యధోరణిలో ప్రసంగిస్తూ మాట్లాడుతూ, ఆంధ్రోద్యమాన్ని ఇకముందు గాంధేయ పద్ధతులలో నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని ఈ ఉద్యమాన్ని శాంతియుతంగా పికెటింగులు, ప్రదర్శనలు రూపంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఉద్యమం పేరిట అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వుండేందుకు గట్టిగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. కాకాని బ్రిగేడ్‌ద్వారా ఈ కృషి కొనసాగుతుందని ఆయన చెప్పారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీకొణిజేటి బ్రహ్మానందరెడ్డి ఈ జిల్లాలో ఇటీవలి పోలీసు కాల్పులలో మృతిచెందినవారి కుటుంబాల వారికి ఆర్థిక సహాయం చేయడానికి తనకు వెయ్యి రూపాయల మొత్తాన్ని పంపారని, ఆ డబ్బును కాల్పులలో మృతి చెందిన వారి కుటుంబాలకు పంపిణీ చేయడానికి తగు ఏర్పాట్లు చేశానని శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు తెలిపారు.

కాకాని బ్రిగేడ్ లక్ష్యాలు, ఆశయాలు

శాసనసభ్యుడు శ్రీ అక్కినేని భాస్కరరావు కాకాని బ్రిగేడ్ ఏర్పాటుచేయడానికి గల కారణాలను వివరించారు.

ఈ స్వచ్ఛంద సేవాసంస్థను స్వతంత్రీయ కాకాని పేరిట ఏర్పాటుచేయడం జరిగిందని, ఆయన ఆశయాలను వ్యాప్తిలోకి తీసుకొనిరావడం ఈ సంస్థ లక్ష్యమని శ్రీ భాస్కరరావు పేర్కొంటూ, దీనికి రాష్ట్ర స్థాయిలో శ్రీ అలపాటి శివాజి అధ్యక్షతన ఒక అడ్‌హాక్ కమిటీని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.

అడ్‌హాక్ కమిటీ సభ్యులు జిల్లాతాలూకా సమితి పంచాయతీ స్థాయిలలో కాకాని బ్రిగేడ్ శాఖలను ఏర్పాటు చేస్తుందని. ఈ సంస్థలో విద్యార్థులు, యువకులు సభ్యులుగా వుంటారని అన్నారు.

రాజుతోపాటు కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, శ్రీ చనుమోలు వెంకట్రావు, శ్రీ అక్కినేని భాస్కరరావు, (శాసనసభ్యులు) శ్రీ పాలడుగు వెంకట్రావు (ఎం. ఎల్. సి.) శ్రీ పిడిరిటి మాధవరావు (జంకిపాడు సమితిఅధ్యక్షుడు) కాకాని బ్రిగేడ్ రాష్ట్ర కాకా అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు శ్రీ అలపాటి శివాజి ప్రభృతులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో శ్రీ మూర్తిరాజు మాట్లాడిన తర్వాత కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ, ఆంధ్రోద్యమాన్ని ఇకముందు గాంధేయ పద్ధతులలో నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని ఈ ఉద్యమాన్ని శాంతియుతంగా పికెటింగులు, ప్రదర్శనలరూపంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. ఈ ఉద్యమం గురించి ప్రస్తావించకుండా వుండేదానికి బాగుండెదని అన్నారు. ఆయన ఇకముందు ఆంధ్రోద్యమం గురించి వ్యంగ్యంగా మాట్లాడకుండా ఉంటారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఫిబ్రవరి 5 వ తేదీ ప్రారంభమయ్యే ఉద్యమ కార్యక్రమం విచారణ రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ వి. వి. సుబ్బారెడ్డిగారే ప్రకటిస్తారని శ్రీ మూర్తిరాజు విలేకరులు అడిగ

"ఇది ఆంధ్రుల ప్రాథమిక స్వత్వాల రక్షణోద్యమం"

కృష్ణాజిల్లా హరిజన, గిరిజన, క్రైస్తవ కార్యకర్తల సభ తీర్మానం

ప్రత్యేకాంధ్ర శాసనసభ తొలి శాసనం భూసంస్కరణలే అని శ్రీ పిన్నమనేని వివరణ

విజయవాడ, జనవరి 30 — ప్రస్తుత ఆంధ్రోద్యమం ఆంధ్రుల ప్రాథమిక స్వత్వాల పరిరక్షణకు జరుగుతున్న ఉద్యమమని. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంలోనే సమాన ప్రతిపత్తి. సాంఘిక న్యాయం సంపూర్ణంగా లభిస్తాయని నేటి పాయంత్రం ఇక్కడి మాంటిస్సోరి స్కూలులో జరిగిన కృష్ణాజిల్లా హరిజన, గిరిజన, క్రైస్తవ తదితర దళిత జాతుల కార్యకర్తల సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

జిల్లా నలుమూలల నుంచి సుమారు మూడు వందలమంది కార్యకర్తలు వచ్చిన ఈ సభకు శ్రీ గురిందపల్లి తిరుపతయ్య అధ్యక్షత వహించారు.

జిల్లా దళితజాతుల సంఘం అధ్యక్షులు శ్రీ కొనేరు రంగారావు స్వాగతం పలికారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, శాసనసభ్యులు శ్రీ కరపాల సూర్యప్రకాశరావు సభను ప్రారంభించారు.

సభలో శ్రీయుతులు గుజ్జల బాలయ్య, మందా ఆశీర్వాదం, అన్నవరపు భాస్కరరావు, మెరకనపల్లి శభాపతి, ఎం.జి. పీటర్, పి.జి. రత్నం, ఎస్. కామ్యుయల్, పాలపర్తి వీరయ్య, యు. ప్రసాదరావు, గోవాడ మల్లికార్జునరావు, టి. ఎస్. పాంచజన్యం, ఎం.-జె. కోటేశ్వరరావు, కె. రమణయ్య ప్రభృతులు ప్రసంగించారు.

శాసనసభ్యులు శ్రీ అక్కినేని భాస్కరరావు, కంకిపాడు సమితి అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు శ్రీ విడికిలి మాదవరావు, శ్రీ కోనేరు కృష్ణారావు, ఉయ్యూరు పురపతి అధ్యక్షులు శ్రీ కాకాని రామమోహనరావు, విజయవాడ సిటీ కాంగ్రెసు అధ్యక్షుడు, కార్యకర్తలు శ్రీ పందూసాహెబ్, శ్రీ మస్తాన్‌రావు, సేవాదళ్ ప్రెసిడెంటు శ్రీ ఆర్. ఎస్. మూర్తి సభకు సందేశాల నిచ్చారు.

కృష్ణాజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎంత చిన్నరాష్ట్రం అయితే ఆర్థికంగా అంత అభివృద్ధి వుంటుందని, ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర శాసనసభచేసే తొలి శాసనం భూసంస్కరణలను అమలు పరచడమేనని, మిరవాడ కమ్యూనిస్టులలో మాటికి 75 మంది ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్నారని, జాతి, మత, కుల పార్టీ, వ్యక్తిగత వివక్షతలు లేకుండా అందరు ఆంధ్రోద్యమాన్ని స్వచ్ఛందంగా బలపరచవలెనని, ఈ ఉద్యమం స్వాతంత్ర్యోద్యమాన్ని మించినదని విజ్ఞప్తి చేశారు.

సభలో వీర కాకానికి, ఆంధ్రోద్యమంలో అశువులను కోల్పోయిన అమరవీరులకు శ్రద్ధాంజలిని ఘటించారు.

సంఘ సంస్కర్త ప్రముఖ హరిజన నాయకులు, మాజీ మంత్రి శ్రీ అరిగె రామస్వామి మృతికి సంతాపాన్ని వెలిబుచ్చారు.

సమాజంలో పీడిత వర్గాలవారి ఆర్థిక, విద్య, ఉపాధి సౌకర్యాలను పెంపొందించుకోవడానికి ప్రత్యేక ఆంధ్రరాష్ట్రమే శరణ్యమని ఇది ముక్కోటి ఆంధ్రుల గౌరవమర్యాదలు, ఆత్మాభిమానానికి సంబంధించినదని. ఇది కేంద్రం రూపొందిస్తున్న ఆర్థిక, సాంఘిక సంస్కరణలకు, జాతీయ విధానాలకు వ్యతిరేకమైనది కాదని వీరు స్పష్టీకరిస్తూ ప్రతి ఆంధ్ర పౌరుడు దీనిని బలపరచవలెనని విజ్ఞప్తి చేస్తూతీర్మానించారు.

ఆంధ్రోద్యమం పేర కొందరు వ్యక్తిగత, రాజకీయ దూషణలను ప్రారంభించినందుకు వీరు విరసిస్తూ, ప్రధాని ఇందిరాగాంధి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రోద్యమాన్ని తక్షణమే గుర్తించవలెనని అభ్యర్థించారు.

హైదరాబాద్‌లో తలదాచుకొంటున్న తెలిసేటట్లు—ముఖ్యంగా హరిజన, గిరిజన, క్రైస్తవ, దళితవర్గాల ప్రజాప్రతినిధులు—నేటికైనా ఈ ప్రత్యేకోద్యమంలో పాల్గొని దళితజాతులవారి ఆశయాదర్శాలకు ప్రతిరూపులు కావలసిందిగా వీరు హితవు పలికారు.

ఆంధ్రోద్యమాన్ని శాంతియుతమైన పద్ధతులలో నిర్వహించవలసిందిగా వీరు ఉద్యమకారులను అభ్యర్థించారు.

సి. ఆర్. పి మిలిటరీ దళాలను వెనువెంటనే ఉపసంహరించవలెనని, పోలీసు కాల్పులపట్ల న్యాయ విచారణను జరిపించవలెనని, నిర్బంధించిన అందరు నాయకులను చేవరకుగా తక్షణమే విడుదలచేయవలెనని వీరు ప్రభుత్వాన్ని కోరారు.

ఆంధ్రోద్యమం నిర్వహణకు ఈ కింది కార్యావరణ సంఘాన్ని జిల్లా స్థాయిలో ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ కోనేరు రంగారావు. ఉపాధ్యక్షులు: ఎం. ఎస్. పి. శ్రీ కోట రామయ్య. సర్వశ్రీ సదర్ల పముడుడు, ఎస్. కామ్యుయేల్, ప్రతిపాటి అనందారాయణ, నందం వెంకటేశ్వరరావు.

ప్రధాన కార్యదర్శి: శ్రీ నందెపు చంద్రశేఖరరావు. కార్యదర్శులు: సర్వశ్రీ గుజ్జల బాలయ్య, మందా ఆశీర్వాదం, బొబ్బిలి శభాపతి, దొండపాటి మల్లేశ్వరరావు, బాబు రెడ్డి వరప్రసాదరావు.

అప్పైటింగ్ సెక్రటరీలు: శ్రీయుతులు టి. ఎస్. పాంచజన్యం, గోవాడ మల్లికార్జునరావు, కంభంపాటి ఇస్రాయేలు, వేల్పుల ఆనంద్ కోటయ్య, కొక్కిలిగడ్డ బాబూరావు.

కార్యవర్గం సభ్యులు: శ్రీయుతులు అరిగె రెడ్డి బాలస్వామి, వెంకటేశ్వరరావు, మన్నె ప్రసాద్, చాబత్రి సాల్మన్, వేముల కేశవరావు, గురిందపల్లి ఇస్రాయేల్, వేముల తొర్జి, ఎస్. జోబ్‌బాబు, దొండపాటి కామ్యుయేల్. మరి 25 మంది సభ్యులను కో ఆప్ చేసి కోవడానికి అధ్యక్షులకు అధికారం ఇచ్చారు.

ఈ కార్యావరణ సంఘం అధ్వర్యాన జిల్లా స్థాయిలో వచ్చే 11వ తేదీలోగా విజయవాడలో రెండు లక్షల మందితో పెద్దఎత్తున ఊరేగింపును, బహిరంగసభను నిర్వహించడానికి వీరు నిర్ణయించి, అప్పుడే సన్నాహాలను ప్రారంభించారు.

ఆంధ్ర న్యాయవాదుల సదస్సు ఫిబ్రవరి 15 వ తేదీకి వాయిదా

విజయవాడ, జనవరి 30— కాకినాడలో ఫిబ్రవరి అయిదవ తేదీన జరుగవలసివున్న ఆంధ్ర న్యాయవాదుల సదస్సును ఫిబ్రవరి 15 వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని ఆంధ్ర న్యాయవాదుల కార్యావరణ సంఘం కార్యదర్శి శ్రీ గొట్టిపాటి మురళీమోహన్ నేడొక ప్రకటనలో తెలియజేశారు.

రవాణా, వార్తా సౌకర్యాలు సరిగా లేనందున ఇలా వాయిదా వేయడం జరిగిందని. ఆంధ్ర న్యాయవాదులందరు అసమానికి హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



సత్తెనపల్లి టైప్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రత్యేకాంధ్రను కోరుతూ జరిగిన సభ

కేంద్రంతో చర్చలకు ఆంధ్ర కాంగ్రెసు నాయకుల సుముఖత

రాష్ట్ర విభజనకు అధిష్ఠానవర్గం అంగీకరించవచ్చునని శ్రీ కొమ్మారెడ్డి విశ్వాసం

న్యూఢిల్లీ, జనవరి 30—

కేంద్ర ప్రభుత్వంతో చర్చలకు వీలుగా తిరిగి సాధారణ పరిస్థితి పునరుద్ధరించాలన్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి విజ్ఞప్తి మేరకు, ప్రధానితోను ఇతర కేంద్ర నాయకులతోను సంప్రతింపులు జరపడంలో నష్టంలేదని ప్రత్యేకాంధ్రవాదులైన కొందరు కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ భవితవ్యం గురించి ప్రత్యేకాంధ్ర ఉద్యమనాయకులతో చర్చలు ప్రారంభం కావడానికిముందు తిరిగి శ్రీ శంకరగిరి సంప్రతింపుల పరిశాలలో పం కేంద్ర ప్రభుత్వం ఎదురుచూస్తున్నట్టు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

శ్రీ శంకరగిరి ఫిబ్రవరి రెండవ తేదీనాటికి రాజధానికి తిరిగి వస్తారని తెలుస్తున్నది. బొంబాయి పర్యటనకు వెళ్ళిన రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఈ వారాంతానికి ఇక్కడకు తిరిగి వస్తారు.

శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ విన్న శ్రీ గిరిని కలుసుకున్నప్పుడు, తాను బొంబాయి నుంచి తిరిగి వచ్చే వరకు ఢిల్లీలో వుండవలసిందిగా రాష్ట్రపతిని ఆయనను కోరినట్లు తెలుస్తున్నది. రాష్ట్రపతి వ్యక్తుతుకు పంపించిన అన్ని అంశాలను చర్చించవచ్చునని ఆయన హామీ విచ్చినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రపతి శ్రీ గిరి ప్రదర్శించిన ఈ వైఖరిపట్ల శ్రీ సూర్యనారాయణ హర్షం వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది.

శ్రీ గిరి చేసిన విజ్ఞప్తికి అనుకూలంగా నిర్మాణాత్మక వైఖరి గైకొనాలని శ్రీ సూర్యనారాయణ. ఏదైనుకు రాజీనామా చేసిన ఆంధ్ర మంత్రులు శ్రీ వి. వి. సుబ్బారెడ్డికి సూచించినట్లు విదితమవుతున్నది.

ప్రధానితోను, ఇతర కేంద్ర నాయకులతోను చర్చలు జరిపి, ప్రత్యేక రాష్ట్ర వాదనను వినిపిస్తే వచ్చే నష్టమేమీ లేదని వీరు భావిస్తున్నట్లు తెలుస్తున్నది. చర్చలకు ముందు రాష్ట్ర విభజన మూడనను కేంద్రం సూత్రప్రాయంగా అ మోదించాలన్న కాంగ్రెసేతర పేర్పాటువాదులతో ఏకీభవిస్తూ కాంగ్రెస్ నాయకులు అదేరకమైన వైఖరిని అవలంబించడానికి వీరు ఇష్టపడినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రపతిపాలన విధింపుకో మాజీముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అనుయాయులలోనహా కాంగ్రెసువాదులలోని పెక్కు వర్గాలవారు సాధారణ పరిస్థితులు పునరుద్ధరించి, స్వేచ్ఛగా చర్చలు జరపడానికి అవకాశమివ్వాలన్న శ్రీ గిరి విజ్ఞప్తికి సుముఖత వెల్లడించగలరని కేంద్ర నాయకులు ఇప్పటికే భావిస్తున్నారు.

హైదరాబాద్ నగరంలో ముల్కీ వివాదం అమలు గురించిన అపోహలను తొలగిస్తే, ఈ కాంగ్రెసువాదులు రాష్ట్ర విభజన పట్ల వ్యతిరేకతను కూడా నిర్ధం కావచ్చునని కేంద్ర నాయకులు భావిస్తున్నట్టు విదితమవుతున్నది. శాంతి భద్రతల పరిస్థితి ధృఢంగా వ్యవహరిస్తూ, రాష్ట్రంలో ఉద్రిక్తత, ఆవేశ కావేషాలు తగ్గడానికి కేంద్రం మరి కొంత కాలం వేచి చూడవచ్చునని తెలుస్తున్నది.

తెలంగాణాకు సంబంధించినంతవరకు ప్రత్యేక తెలంగాణా కోడతున్న డా. టి. చెన్నారెడ్డి అలాన్ని పెంచే జటిల పరిణామాలను కేంద్రం జాగ్రత్తగా గమనిస్తున్నది. ఇక్కడి కూడా తెలంగాణా కాంగ్రెస్ వాదుల నిర్ణయం తడుగులేనిది కాకపోవచ్చునని కేంద్ర నాయకులు భావిస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర నాయకుల మధ్య చర్చల పరిధి స్థాయి ఒకటి. రెండు రోజుల తరువాతకాని తెలియకపోవచ్చునని తెలుస్తున్నది.

శ్రీ సూర్యనారాయణ ప్రభృతులు నేడు కాంగ్రెస్ అధ్యక్షునికి రాజీనామాలు సమర్పించడానికి ముందు ఆంధ్ర ఎం. పి. ల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి రాజీనామా చేయని ఎమ్. పి. లు ముగ్గురు వచ్చారు. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉప నాయకుడు శ్రీ బి. ఎస్. మూర్తి, శ్రీ కె. రామకృష్ణారెడ్డి, శ్రీ ఎస్. నారాయణప్ప సమావేశానికి హాజరయారు.

జనవరి 28 లోగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు ప్రకటన జరగాలన్న తమ కోర్కెను అంగీకరించనందువల్ల రాజీనామాలు సమర్పించవలసి వచ్చిందని శ్రీ సూర్యనారాయణ డాక్టర్ శర్మకు చెప్పినట్టు తెలుస్తున్నది.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం తప్ప ఇక ఏదీ సంతృప్తిపరచజాలదని తాను డాక్టర్ శర్మకు స్పష్టంచేసినట్టు శ్రీ సూర్యనారాయణ విలేకరులతో చెప్పారు. ముల్కీ ఉద్యమనలను రద్దుచేసినప్పటికీ, రాష్ట్ర విభజన తప్పదేనికి అంగీకరించరనిఆయనచెప్పారు.

తమ చర్య కాంగ్రెస్ పార్టీ విధానాలకు కార్యక్రమాలకు వ్యతిరేకం కాదని రాజీనామా చేసిన ఎమ్ పి. లలో ఒకరు పత్రికల వారికి చెప్పారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వం పట్ల తమకు విశ్వాసం కలదని ఆయన అన్నారు.

తమ అభిప్రాయాలను ప్రధానికి తెలపాలని తాను శ్రీ వి. ఎస్. మూర్తిని కోరినట్టు శ్రీ సూర్యనారాయణ చెప్పారు.

ప్రధాని, ఆంధ్ర తెలంగాణా నాయకుల రౌండ్ టేబిల్ సమావేశం జరపవచ్చునని. అయితే ఆ సమావేశంలో రాష్ట్ర విభజన సమస్యను కూడా చర్చించాలని వారు సూచించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సోషలిస్టు ఫ్రంట్ ఏర్పాటు

రాష్ట్ర సమగ్రత కొనసాగింపు, సోషలిస్టు కార్యక్రమాలఅమలుకుకృషి లక్ష్యాలుగా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 30—మాజీ మంత్రి శ్రీ జి. రాజారామ్ అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సోషలిస్టు ఫ్రంట్ ఒకటి ఇక్కడ ఏర్పడింది.

కాంగ్రెసు కార్యక్రమాలు, ముఖ్యంగా భూసంస్కరణలు అమలుపరచేందుకు యంత్రాంగాన్ని నెలకొల్పడమే ఈ ఫ్రంట్ ప్రధాన లక్ష్యమని శ్రీ రాజారామ్ నేడు జరిగిన పత్రికా గోష్ఠిలో తెలియజేశారు. ఏర్పాటుస్థాయిలో శాఖలను ఏర్పరచి, గ్రామాల వారిగా రికార్డులను తనిఖీచేయని పక్షంలో భూసంస్కరణలు సమర్థంగా అ మలు పరచజాలమని ఆయన అన్నారు.

అధికార, అనధికారులలో అన్ని స్థాయిలలో లంచగొండితనానికి వ్యతిరేకంగా తమ ఫ్రంట్ పోరాడుతుందని ఆ యన అన్నారు. ఈ విషయంలో ప్రజలు ఉద్యమం నిర్వహించవలసి వుందని శ్రీ రాజారాం చెప్పారు.

ఇన్న ఇక్కడ జరిగిన సోషలిస్టు కార్యకర్తల రాష్ట్ర సదస్సులో శాసనసభా కాంగ్రెసు పార్టీ నాయకులు శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగించారు. సదస్సుకు శ్రీ రాజారాం అధ్యక్షతవహించారు.

కార్యదర్శి శ్రీ టి. వెంకటరామయ్య సభికులకు స్వాగతం పలికి సంస్థ లక్ష్యాలను వివరించారు.

ప్రస్తుత ఆందోళనను గురించి సదస్సు తన తీర్మానంలో ప్రస్తావిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో భూసంస్కరణల అమలు, ఆహారధాన్యాల బోకు వ్యాపారం జాతీయం పనుల్లకు అవరోధం కల్పించడానికి లంచగొండితనాలు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రస్తుత సంక్షోభానికి సామరస్యంగా పరిష్కారం కనుగొనేందుకు కాంగ్రెసు అధిష్ఠానవర్గం చేస్తున్న ప్రయత్నాలను సదస్సు హర్షిస్తూ, స్వాగ్రహపర శక్తులు, అభివృద్ధి నిరోధకులతో రాజీ పడరాదని. ఇట్టి శక్తులను అణచివేయాలని కోరింది.

భూసంస్కరణలు త్వరితంగా అమలు జరపాలని, ఆహారధాన్యాల బోకువ్యాపారం తక్షణం జాతీయం చేయాలని, దుర్భిక్ష నివారణ పనులు వెంటనే చేపట్టి, పంచిపెట్టే పాకర్యం కల్పించాలని సదస్సు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

రాష్ట్ర సమైక్యతను కొనసాగించడమే తమ విధానమని ఫ్రంట్ ప్రకటించింది. రాష్ట్రంలో కొంతి భద్రతలను కాపాడి, పబ్లిక్, ప్రైవేటు ఆస్తుల విధ్వంసాన్ని నిరోధించాలని ప్రభుత్వాన్ని కోరింది.

జంటనగరాలలో ప్రస్తుతం తెలంగాణా విద్యార్థులకు ఇస్తున్న హాస్టళ్లకు ఎట్టి ఆటంకం లేకుండా, ఆంధ్రప్రాంతంవారికి సమాన విద్యాసౌకర్యాలు కల్పించాలని. రాయలసీమ, ఇతర వెనుకబడిన ప్రాంతాలకు తగిన విధులతో ప్రాంతీయ సంఘాలను ఏర్పరచాలని ఫ్రంట్ కోరింది.

కాంగ్రెసు నాయకులు, ముఖ్యంగా స్వాతంత్ర్యానంతరం అధికారంలోనికి వచ్చినవారి ఆస్తులపై దర్యాప్తుకు కమిషన్ నియమించాలని సోషలిస్టు ఫ్రంట్ కోరింది.

కాంగ్రెసు పార్టీ సోషలిస్టు విధానాలను విజయవంతంగా అ మలు పరచేందుకు కాంగ్రెసులోనే సిద్ధాంతాలను ప్రచారంచేసే శాఖను ప్రారంభించాలని సదస్సు తీర్మానించింది.

12 మంతో రాష్ట్ర కార్యవర్గం, 21మంది సభ్యులతో రాష్ట్ర కౌన్సిల్సు రాష్ట్ర కన్వీనర్ నియమించారు. రాష్ట్ర కార్యవర్గంలో ఇతరులతోపాటు శ్రీయుతులు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, టి. కె. ఆర్. శర్మ, నన్నపనేని వెంకటరావు, ఎం.నాగదాస్, టి. వెంకట్రామయ్య, కె. రాజమల్లు (ప్రాంతీయకమిటీ అధ్యక్షులు) సి. జగన్నాథరావు (డిప్యూటీ స్పీకర్) వుంటారు.

రాష్ట్ర కౌన్సిల్‌లో ఇతరులతో పాటు శ్రీయుతులు సుజ్జి తులసీదాసు, పి. పి. రమణ, ఎం. ఎస్. పి. ప్రసాదరావు, పి. శేషావతారం, బి. బసవ్, యస్ల గోపయ్య, శాసనసభ్యులు శ్రీ లక్ష్మిరెడ్డి, గోవిందసింగ్ శాసనసభ్యులు సభ్యులు వుంటారు.

తెనాలిలో లాఠీ ఛార్జి: 12మందిఅరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, జనవరి 30— ఆర్. టి. సి. బస్సుల నిలువుదల ఉద్యమం సందర్భంలో నేడిక్కడ ప్రదర్శకులపై పోలీసులు లాఠీ ఛార్జి జరిపారు.

ఆంధ్ర ప్రజాపరిషత్, పట్టణ బహుజన విద్యార్థి కార్యావరణ సమితి, ఆంధ్రసేనల ఆధ్వర్యాన స్థానిక బస్సుస్టాండ్ వద్ద పికెటింగ్ జరిగింది. ఎలాగైనా బస్సులను నిలువుదల చేయాలని ప్రదర్శకులు, సడిపించాలని అధికారులు పట్టుదలతో పున్నట్టు కన్పించడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

ఒక దశలో అకస్మాత్తుగా బస్సు లన్నింటి డిపోకి తరలించారు. తరువాత కొన్ని బస్సులను తీసుకువచ్చారు. బస్సులను సడిపడం నిరోధించాలని ప్రదర్శకులు పట్టబట్టి చూపించారు. అప్పుడు ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. పోలీసులు లాఠీ ఛార్జి జరిపడంతో పరిస్థితి ఉద్రిక్తమై దుకాణాలపై కొట్లను మూసివేశారు.

12మందిని అరెస్టులోకి తీసుకొన్నారు. ఆంధ్ర ప్రజాపరిషత్ నాయకులు శ్రీ డి. సోమశేఖరరావు ఒక ప్రకటనచేస్తూ, ఉద్యమాన్ని ప్రక్కత్రోవను పట్టించే పోలీసు చర్యను గర్హించారు.

నవంధ్ర విద్యార్థి సమితి మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ హుల్కూమ్ అలి శేషయ్య జనవరి 28వ తేదీన మాట్లాడుతూ, చతుర్థ ప్రజాపాలకాలంలో జరిగిన రాసి మూతిచిన విద్యాభివృద్ధి దేశ పురోగతికి ప్రతిబంధకరంగా రూపొందగలదని హెచ్చరించినట్టు పత్రికల వార్త.

జాప్యం లేకుండా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు

కేంద్రానికి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, జనవరి 30— ఆంధ్రలోని పరిస్థితి కేంద్రం ఎంత త్వరగా అర్థంచేసుకొంటే, కాంగ్రెసుకు, కేంద్ర ప్రభుత్వానికి అంత మంచిదని మాజీ ఉపముఖ్యమంత్రి, శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు హెచ్చరించారు.

మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేటి రాత్రి ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి తమదుడు శ్రీ శంకరగిరి ఆంధ్రుడుగా పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి వచ్చినట్టు తనకు తెలిపారని అన్నారు.

ఆంధ్రలో పరిస్థితిని ఆయన రాష్ట్రపతికి ప్రధానికి వివరించే అవకాశం వున్నదని అన్నారు.

సంప్రతింపులకు ముందుగా తాను లోగడ పెట్టిన వరతులను అంగీకరించాలని తాను శ్రీ శంకరగిరికి స్పష్టంచేశానని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు

సి. ఆర్. పి. వి ఉపసంహరించాలని, కాల్పులపై న్యాయ విచారణ జరిపించాలని, డిటెన్యూలను విడుదల చేయాలని, ఉద్యోగులపై గైకొన్న చర్యలను రద్దు చేయాలని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

ప్రశాంత పరిస్థితి నెలకొనడానికి తాను కాయకల్ప కృషి చేస్తున్నానని ఆయన అన్నారు.

అయితే సి. ఆర్. పి. వి వీధులలో విన్యాసాలు జరిపించరాదని ఆయన అన్నారు.

అంధ్రలో ఉద్యమం గురించి దేశంలోని ప్రజాస్వామ్య శక్తులు సహృదయంతో అర్థం చేసుకోవాలని ఆయనవిజ్ఞప్తి చేశారు.

అంధ్రులు సాగిస్తున్న చరిత్రాత్మక పోరాటం గురించి దేశ ప్రజలకు తెలుసునని ఈ పోరాటంలో ఎందరో ప్రాణాలను అర్పించారని. ఉద్యమాన్ని ప్రజాస్వామ్య పద్ధతులలో రాజ్యాంగబద్ధంగా కొనసాగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

అంధ్రుల కోర్కెనుగురించి కేంద్రానికి జ్ఞాతపూర్వకంగానున. ఇతరత్రాను తెలిపినా. కేంద్రం వాటిని పెడచెవిని పెట్టిందని ఆయన అన్నారు.

ఎక్కడోఅక్కడి కాల్పులు జరుగుతున్నాయని. ప్రభుత్వం స్తంభించిపోయిందని. అయినప్పటికి కేంద్ర నాయకులు నిర్లక్ష్యవైఖరిలో వుండడం కోతదియమని అన్నారు.

పరిస్థితిని ప్రధాని అర్థంచేసుకొని ప్రత్యేక రాష్ట్రాన్ని వెంటనే ప్రకటించాలని ఆయన కోరారు.

ప్రజాస్వామ్యంలో విశ్వాసం వున్న వారంతా అంధ్రుల న్యాయసమ్మతమైన కోర్కెను బలపరచి తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

"కేంద్ర ప్రభుత్వం వాస్తవాన్ని గుర్తించాలి"

అప్పటివరకు సాధారణ పరిస్థితుల పునరుద్ధరణ సాధ్యంకాదని శ్రీ ఎ. శ్రీరాములు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 30— కేంద్ర ప్రభుత్వం వాస్తవాన్ని ఆకళింపుచేసుకోవడానికి తిరస్కరించినంతకాలం రాష్ట్రంలో సాధారణ పరిస్థితి సాధ్యంకాదని శాసనసభ్యులు ఎన్. జి. ఓ. నాయకుడు శ్రీ ఎ. శ్రీరాములు పేర్కొన్నారు.

ఆయన నేడొక పత్రికా ప్రకటనచేస్తూ, రాష్ట్రపతిపాలనలో కూడా ఆందోళనకారుల పోలీసు కాల్పులు నిరాఘాటంగా సాగుతున్నాయని అన్నారు.

ఉద్యోగుల పోరాటం ప్రజాఉద్యమంలో ఒకభాగం కనుక, తిరిగి పనులలో చేరాలని గవర్నర్ సలహాదారు చేసిన విజ్ఞప్తి కూడా ప్రయోజనరహితమని ఆయన పేర్కొన్నారు.

చర్చలు జరపడానికి సమరస వాతావరణం నెలకొల్పాలని భావించిన పక్షంలో ప్రభుత్వం అన్నిరకాల నిర్బంధ చర్యలను విరమించడం అత్యవసరమని ఆయన సూచించారు.

చర్చలు జరపడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు విశ్వసించాలంటే ప్రభుత్వం ముందు డిటెన్యూలను విడుదల చేయాలని. అరెస్టులను ఆపాలని, సి ఆర్. పి. సైన్యాన్ని ఉపసంహరించాలని, పోలీసు కాల్పులపై న్యాయవిచారణ జరిపించాలని శ్రీ శ్రీరాములు వివరించారు.

ప్రజా ప్రతినిధుల అభిప్రాయసేకరణకు రహస్య బ్యాలట్ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తే, అది అనుచితమని. ప్రజలను మభ్యపరచడానికి అదొక తెలివైన సాధనమని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండా ప్రభుత్వం నివారించజాలదని ఆయన అన్నారు. తెలిసేటట్లు రాష్ట్ర విభజన పనస్యపై ఎన్నికలకాలేదు కనుక. కోట్లాది ప్రజల నివిష్యత్తును నిర్ణయించే అధికారం తెలిసేటట్లు కలిగిన అయిన అన్నారు.

తెలిసేటట్లు అభిప్రాయానికి విలువనిచ్చినప్పటికి, ఉభయప్రాంతాలకుచెందిన అధిక సంఖ్యాకులైన తెలిసేటట్లు ఇప్పటికే రాష్ట్ర విభజనను కోరుకున్నారని ఆయన అన్నారు.

విజయవాడ డివిజన్‌లో రైల్వే ఆస్తులపై దాడులు

తెలంగాణాలో ఆందోళనకారుల ఉధృతం: పట్టుచోట్ల సిగ్నలింగ్ సామగ్రి ధ్వంసం

విజయవాడ, జనవరి 30— దక్షిణమధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో గత రాత్రి కొన్ని విధ్వంస చర్యలు జరిగినట్టు నేడిక్కడి అధికారపూర్వకంగా ప్రకటించారు.

ప్రత్యేకాంధ్ర ఉద్యమకారులు గతరాత్రి పెదఅవుటుపల్లి—గన్నవరం స్టేషన్‌ల మధ్య, తేలప్రోలు—గన్నవరం స్టేషన్‌ల మధ్య 84 అడుగుల పొడవున పెద్ద రాళ్ళను అడ్డం పెట్టారు.

అయితే హౌరా—మద్రాసు ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదం నుంచి తప్పించుకోగల్గింది. ఇంజన్ డ్రైవర్ ఆ రాళ్ళను గమనించగల్గడాని అధికార పర్తమానంలో పేర్కొన్నారు.

రాళ్ళను తొలగించే కార్యక్రమం పల్లి, మద్రాసు—హౌరా జనతా ఎక్స్‌ప్రెస్‌ను గన్నవరం వద్ద నిలిపివేశారు. ఎలితంగా హౌరా—మద్రాసు మెయిల్ 210 నిమిషాలు ఆలస్యం అయింది.

ఆందోళనకారులు పూళ్ళ—తేలప్రోలు స్టేషన్లమధ్య గతరాత్రి సిగ్నల్ పరికరాలను ధ్వంసం చేశారు. నిడదవోలు—రామపర్ప్పాడు స్టేషన్లమధ్య ఫిష్‌ప్లేట్లు కూడా తొలగించారు.

విజయవాడ—బందరు, విజయవాడ—గుంటూరు, తెనాలి—రేపల్లె ప్యాసింజరు రైళ్ళ రద్దు కొనసాగుతున్నదని డివిజనల్ కార్యాలయం తెలియజేసింది.

ఆంధ్రలో సాగుతున్న ఈ ఉద్యమం తెలంగాణాకు కూడా పాకుతున్నది. నేడు ఉభయ ప్రాంతాలలోను రైల్వే ఆస్తుల విధ్వంసం, రైళ్ళ నిలుపుదల సంఘటనలు పెక్కు జరిగినట్టు తెలుస్తున్నది

దక్షిణమధ్య రైల్వే ఏడుదలచేసిన ప్రకటనను బట్టి విజయవాడ స్టేషన్‌లో ప్రదర్శకులు నేడు నిర్బంధించి పనిముంచి బలవంతంగా పంపించివేశారు.

వాడి సౌత్, నార్త్ క్యాబిన్‌లలో ప్రవేశించి, అడ్డుపడ్డం, ఎంతో విలువైన సిగ్నలింగ్ పరికరాలను ధ్వంసం చేశారు. తెలంగాణా ప్రాంతంలో ఆందోళనకారులు నేడు కాజీపేట—విజయవాడ ప్యాసెంజరుకు కేసముద్రం—తొర్రూరుపల్లి మధ్య హౌస్ పైప్ తొలగించివేశారు. అలాగే మహబూబాబాద్ వద్ద రాళ్ళు విసిరి క్యాబిన్‌ను ధ్వంసం చేశారు.

సికింద్రాబాద్—కాజీపేట సెక్షన్‌లో పసునూరు వద్ద ప్రదర్శకులు రేపటి మీదా వేయవలసింది గా ఒత్తిడిచేసి, లోకోలను ఇవ్వకుండా చేశారు.

భూసంస్కరణల చట్టం అమలు

సాధారణ పరిస్థితులు ఏర్పడిన తరువాతనే సాధ్యమని శ్రీ వి. కె. రావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జనవరి 30— రాష్ట్రంలో తిరిగి సాధారణ పరిస్థితులు ఏర్పడిన తరువాతమాత్రమే భూసంస్కరణల పరిమితిచట్టం అమలును చేపట్టగలమని గవర్నర్ ప్రత్యేక సలహాదారు శ్రీ వి. కె. రావు పత్రికల వారితో చెప్పారు.

ఒక విలేకరి ప్రశ్నకు జవాబుగా ఆయన ఈ విషయం చెప్పారు.

ఒక్కొక్కరివద్ద ఎంత భూమి గురించిన ప్రశ్న ఉన. అభ్యంతరాలు తెలుపవలసిందిగా కోరడ

కడపలో రిక్షాలు, సైకిళ్లతో అపూర్వ ప్రజాప్రదర్శన

ప్రత్యేకాంధ్ర నినాదాలతో జరిగిన ఊరేగింపువల్ల రాకపోకలకు అంతరాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, జనవరి 31— ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రానికి మద్దతుగా మొన్న సాయంత్రం ఇక్కడ కడప జిల్లా విద్యార్థి కార్యాచరణ సమితి నాయకత్వాన సైకిళ్లు, రిక్షాలతో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది.

అయిదు వందలకు పైగా రిక్షాలు, 300కు పైగా సైకిళ్ళతో ఈ ఊరేగింపు కడప టౌన్ పోలీసు స్టేషన్ మీదుగా వెళ్ళింది.

ప్రధాన వీధిని కలిపే అన్ని సందులు, రోడుకు రెండు వైపులా జనం నిలబడి ఊరేగింపును తిలకిస్తూ వుండడంతో అన్ని వైపులా రాకపోకలు గందర్వరకు పైగా ఆగిపోయినాయి.

లాఠీఛార్జి సంఘటన

జనవరి 27 వ తేదీన కడపకు మైలు దూరంలో వున్న చప్పుయ్యేట రైల్వే గేటు సమీపాన దాదర్-మద్రాసు ఎక్స్ ప్రెస్‌ను నిలిపివేయడానికి వెళ్ళిన విద్యార్థులు, గ్రామస్థులపై లాఠీఛార్జి జరిపించిన జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంటును విశేషంగా విచారిస్తూ వినాదాలుచేశారు.

రైలాపండివి ముందుకు సాగనీయడానికి వీలుగా ప్రదర్శకులను గెంటివేయడమే జరిగింది.

ఆ చర్యను లాఠీఛార్జిగా చెప్పడం తప్పని జిల్లా కలెక్టర్ ఆరోజున ప్రకటించారు.

బహిరంగసభ

విన్న మానవేటలో జరిగిన బహిరంగ సభలో ఎట్టిన స్వతంత్ర పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ సి. వి. సుబ్బారెడ్డి, పందాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీ డి. సుబ్బారెడ్డి, శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి, శ్రీ పి. సాంబశివయ్య ప్రసంగిస్తూ ఆంధ్రోద్యమాన్ని అక్కడి సిద్ధించేవరకు కొనసాగిందాలని ఉద్బోధించారు.

ఆంధ్రులపట్ల ఇందిరాగాంధి ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరిస్తున్నందుకు, ప్రత్యేకరాష్ట్రం కావాలంటూ ప్రజలు న్యాయంగా చేస్తున్న విజ్ఞాపనను నిర్లక్ష్యం చేస్తున్నందుకు దాదా ప్రధాని ఇందిరను విమర్శించారు.

ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించే లక్ష్యంతో అహింసా సరళి పరిష్కరించుకోవలసినదని, ప్రధానిఇందిర అధికార స్థైర్యంలో ఈగలా ఎడి కొట్టుకోవలదని విజ్ఞప్తి చేశారు.

శ్రీ సి. ఆర్. కృష్ణభగవాన్ ప్రసంగిస్తూ బోషల్టు కార్యక్రమాల పేరుతో ప్రధాని ఇందిర బలహీనవర్గాల దృష్టిని ప్రజాస్వామ్య హక్కులనుంచి మరలిస్తున్నారని ఆరోపించారు.

ప్రస్తుత ఆందోళనను శాంతియుతంగా సాగించవలసిన అవశ్యకతకలదని అన్నారు అసాంఘికమైన సంఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు.

వర్తక సంఘాల తీర్మానం

కడప అహార ధాన్యాల వర్తక సంఘం, కడప వస్త్రవిక్రేతల సంఘం, కడప పసుపు వర్తకుల సంఘం, కడప నగర వర్తక సంఘం విన్న ఇక్కడ సమావేశమైంది.

వెంటనే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేయవలసిందని రాష్ట్రపతి శ్రీగిరి, ప్రధాని ఇందిరలకు విజ్ఞప్తిచేస్తూ తీర్మానం చేశారు.

రాష్ట్ర విభజనమినహా రెండు ప్రాంతాల ప్రజలకు ఎదీ సంతృప్తికరమైనదని వారు కేంద్ర నాయకులకు స్పష్టంచేశారు.

ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలను ప్రకటిస్తూ రాష్ట్రపతి శ్రీ గిరి, ప్రధాని ఇందిర ఓదాన ప్రకటనలుచేస్తేనే శాంతి పరిరక్షణకు ప్రభుత్వం గైకొనే చర్యలు ఫలప్రదమవుతాయని అన్నారు.

ఆంధ్రలో ప్రారంభమైన ఉద్యమం స్వార్థపరులైన ప్రారంభించిన ఉద్యమం కాదని, ఈ ఉద్యమాన్ని ఇలా కొనసాగనీయడం కేంద్రానికి మంచిది కాదని కూడా ఆ సమావేశం తీర్మానంలో పేర్కొన్నది.

సమావేశానికి కడప అహార ధాన్యాల వర్తకసంఘం ప్రెసిడెంట్ శ్రీ ఎమ్. వి. సుబ్బయ్య అధ్యక్షత వహించారు.

కడప కలెక్టర్ హెచ్చరిక

కడప టౌన్ మినహా జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు ఫిబ్రవరి 1 వ తేదీన ప్రారంభమవుతాయని. ఒకటవ తేదీనుంచి ప్రెజరీలు ప్రారంభమవుతాయని జిల్లా కలెక్టర్ శ్రీ వి. చంద్రమోళిరెడ్డి ప్రకటించారు.

పనిచేయడానికి సిద్ధపడిన గజిటెడ్ ఆఫీసర్లకు ఇబ్బందులు కల్పించినా లేక వారి దైనందిన ఆఫీసు నిర్వహణలో ఆటంకపడిన ఆందోళనకారులు, లేదా మరెవ్వరిపట్లనైనా కఠినంగా వ్యవహరించగలమని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

దీర్ఘకాలంనుంచి జరుగుతున్న పోరాటం, ఆందోళనను ఉధృతం చేయడానికి గైకొంటున్న వివిధ చర్యలు గురించి ప్రస్తావిస్తూ ఆందోళన శాంతియుతంగా కొనసాగినంత కాలం తాను ఉద్యమాన్ని వ్యక్తిగతంగా భరించగలనని. రాష్ట్ర ప్రభుత్వం కూడా అటువంటి ఉద్యమాన్ని అణచాలని అనుకోవడంలేదని జిల్లా కలెక్టర్ అన్నారు.

హింసాత్మక చర్యలు, ఆస్తుల ధ్వంసానికి దూరంగా వుండవలసిందని ఉద్యమకారులకు శ్రీ రెడ్డి విజ్ఞప్తిచేశారు.

కలెక్టర్‌పై కార్యాచరణ సమితి సభ్యుని ఆరోపణ

జనవరి 28 వ తేదీన జిల్లా కలెక్టర్ ఎట్టి హెచ్చరిక లేకుండానే లాఠీఛార్జి చేయవలసిందిగాసి.అర్.పి.ని ఆదేశించారని. అందులో ఒక సాయుధ రిజర్వు పోలీసుమరొక వ్యక్తి గాయపడ్డారని అంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి సభ్యుడు శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు.

అయన ఒక ప్రకటనచేస్తూ ప్రదర్శకులు చెమ్మున్నియ్యపేట గేటుకు వెళ్ళి దాదర్ ఎక్స్‌ప్రెస్‌ను నిలిపివేశారని, అంతలోనే పోలీసు సూపరింటెండెంట్, జిల్లాకలెక్టర్ అక్కడకు వచ్చారని. అయితే ఎట్టి హెచ్చరిక లేకుండానే ఆందోళనకారులపై లాఠీఛార్జి చేయవలసిందిగా ఉత్తర్వుచేశారని. పరిస్థితి కొందరు తీవ్రంగా గాయపడడం జరిగినదని వివరించారు.

అయితే శ్రీరాజగోపాలరెడ్డి ఆరోపణను జిల్లా కలెక్టర్ దృష్టికి "ఆంధ్రజ్యోతి" ప్రతినిధి తీసుకొనివెళ్ళగా ప్రదర్శకులను గెంటివేయడమే జరిగిందని లాఠీఛార్జి జరుగలేదని. అయితే అందుకు ఎవరైనా గాయపడినారేమో తెలియదని అన్నారు.

ఆంధ్రోద్యమం పట్ల సానుభూతిగా విజయవాడ లోకోషెడ్ నుంచి బయటికి వచ్చివేస్తున్న రైల్వే ఉద్యోగులు, కార్మికులు

ప్రత్యేకరాష్ట్ర సాధనకు సత్యాహింసల మార్గం

ఆంధ్ర యువకులు చేపట్టాలని సర్వోదయ నాయకుడు శ్రీ గెడ్డం సన్యాసిరావు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తుని, జనవరి 31— ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించుకునేందుకు గాంధీజీ బోధించిన సత్యాహింసల మార్గాన్ని అనుసరించాలని హింసను విడనాడాలని సర్వోదయ నాయకుడు శ్రీ గెడ్డం సన్యాసిరావు ఆంధ్ర యువకులకు విజ్ఞప్తి చేశారు.

ఉద్యమంలో మరణించిన ఆంధ్ర యువకులకు ఆత్మశాంతికై మౌనాన్ని పాటిస్తూ, 21 రోజులపాటు నిరాహార దీక్షలకు పూనుకొనడంద్వారా ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించుకొనాలని అయన ఉద్బోధించారు.

ఇక్కడికి మూడు మైళ్ళదూరంలోవున్న రామవరం గ్రామంలో శాసన సభ్యురాలు శ్రీమతి విజయలక్ష్మి జై ఆంధ్ర పతాకాన్ని ఆవిష్కరించారు. ఆంధ్రోద్యమ నాయకుడు ఉక్కు కాకానికి, ఉద్యమంలో అసువులు బాసిన పెక్కుమంది ఆంధ్ర వీరులకు అమెశ్రద్ధాంజలి ఘటించారు.

శాసన సభ్యుడు శ్రీ సూర్యదారాయణ మాట్లాడుతూ ఆంధ్రలో ఇప్పుడు ఒకటే పార్టీ వుందని, అది ప్రజల పార్టీ అని చెప్పారు.

మాజీ శాసనసభ్యుడు శ్రీ రాజా బుల్లాబాబు మాట్లాడుతూ కాకినాడ సమావేశంలో శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పాత్రను ప్రశంసించారు.

శ్రీ సుబ్బారావు ఆంధ్రోద్యమాన్ని ప్రేమించి విప్లవంతో పోల్చారు.

శ్రీ ఈలంకి వెంకటరావు ప్రసంగిస్తూ ఇంత సంకటంలో కూడా కొందరు మంత్రులు అనుసరిస్తున్న వైఖరిని విమర్శించారు.

శ్రీయుతులు కె. జగన్నాథరావు, చిక్కాల రామారావు, కానిన మల్లేశ్వరరావు ప్రసంగించారు. తుని బార్ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ మాందాత సుందరం కూడా హాజరయ్యారు. దాదాపు ఆరువేల మంది ప్రజలు పాల్గొన్నారు.

నెల్లూరులో కాగడాల ఊరేగింపు

నెల్లూరు, జనవరి 31—

విన్న సాయంత్రం రెండువందల మంది యువకులు నెల్లూరులో కాగడాల ఊరేగింపు జరిపారు.

ఈ ఊరేగింపు రంగనాయకులపేటనుంచి శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డి విగ్రహం, లంకరోడ్డు, గాంధీవిగ్రహం, సుబేదార్ పేటరోడ్డు రాళ్ళపల్లి, రామసుబ్బయ్య వీధులమీదుగా తిరిగి సుబ్బారెడి విగ్రహం, శాంతపేట మీదుగా రంగనాయకులపేటకు చేరింది.

ఉదయగిరిలో పెద్ద ఊరేగింపు

నెల్లూరుజిల్లా ఉదయగిరిలో 29వ తేదీన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని కోరుతూ దాదాపు 5000 మందితో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగినట్లు తాలూకా కార్యాచరణ సమితి అధ్యక్షుడు తెలియచేస్తున్నారు.

ఈ ఊరేగింపుకు శ్రీయుతులు ఎం. ఎ. మజీద్, ఎ. ఆర్. అబ్దుల్‌ఖాదర్ ప్రభృతులు నాయకత్వం వహించారు.

ఇందులో ప్రజాపరిషత్తు, ఆంధ్రసేవ, ఎన్. జి. ఓలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తాలూకా ఆఫీసు, పోస్టు ఆఫీసులపై జై ఆంధ్ర పతాకాలను ఎగురవేశారు.

కె. సీతయ్య నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న శిబిరంవద్ద శ్రీ ఎం. ఎ. మజీద్ అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. రాష్ట్ర విభజన జరిగేవరకు ఆందోళన జరగాలని. ఇందులో ప్రతి ఒక్కరు పాల్గొనాలని శ్రీ మజీద్ విజ్ఞప్తిచేశారు.

ఈ సమావేశంలో శ్రీయుతులు ఎస్.ఆర్ అబ్దుల్ ఖాదర్.ఎం. తిమ్మయ్య. టి. అదియ్య ప్రభృతులుకూడా ప్రసంగించారు.

పోలీసు కాల్పులలో మృతిచెందిన వారికి జోహార్లు అర్పించారు. డిటెన్యూలను విడుదల చేయాలని, ఎస్.జి.ఓ.లపై క్రమశిక్షణ చర్యలను ఉపసంహరించుకోవాలని నాయకులు కోరారు.

ఈ ఊరేగింపులోను, బహిరంగ సభలోను ఎస్.జి.ఓ.లు, విద్యార్థి నాయకులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

శ్రీ కె. రామకృష్ణారెడ్డి హెచ్చరిక

హైదరాబాద్, జనవరి 31— ఆంధ్ర ప్రాంతం ఉద్యోగులను సంతృప్తి పరచేందుకు కేంద్రం మరిన్ని మినహాయింపులు ఇచ్చేందుకు నిర్ణయించడం వల్ల తెలంగాణా ఉద్యోగులు మరింత ప్రమాదంలో పడే అవకాశం వుందని తెలంగాణా ఉద్యోగుల సంఘాల కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ కె. రామకృష్ణారెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు.

అందువల్ల, తెలంగాణా ఉద్యోగులు జాగరూకతతో వుండి, తాము ఇవ్వబోయే సమ్మె నిలుపుకు సంసిద్ధంగా వుండాలని ఆయన కోరారు.

ఈ అంశాన్ని చర్చించేందుకు ఫిబ్రవరి 4వ తేదీన సంఘం సభ్యుల సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది.

ఎలిశేపాడు, జనవరి 31— నేతాజీ యువజన మండలి సభ్యులు నేతాజీ 76 వ జయంతిని జరిపారు. ఈ సందర్భంగా జై ఆంధ్ర పతాకను ఇక్కడ శ్రీమతి త్రిపుర పని మాణిక్యమ్మ ఆవిష్కరించారు.

రాష్ట్ర విభజనకు పాత కాంగ్రెస్ మద్దతు

న్యూ ఢిల్లీ, జనవరి 31— ప్రతిపక్ష కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆంధ్రప్రదేశ్ విభజన వాదనను సమర్థించింది. ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్ర విభజనతప్ప మార్గం లేదని పేర్కొన్నారు.

రెండురోజులపాటు సమావేశం జరిపిన కమిటీ ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత పరిస్థితికి కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత అని నిందించింది.

విభజన ప్రతిపాదనను ముగురు సభ్యులు శ్రీమురార్జీ దేశాయి, శ్రీ సి. బి. గుప్తా, శ్రీఎం. ఎస్. గురుపాదస్వామి మాత్రమే వ్యతిరేకించారు.

ఒంగోలు పోలీసుస్టేషన్‌పై ఆంధ్ర పతాకావిష్కరణ

8 మంది అరెస్టు: నేడే జిల్లాలో ఊరేగింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, జనవరి 31— నిన్న ఇక్కడ ఆంధ్ర ఉద్యమకారులు పోలీసు కంట్రోలు రూముపై ఆంధ్ర పతాకాన్ని ఆవిష్కరించిన సందర్భంలో ఎనిమిది మందిని అరెస్టు చేయగా వారిని జుడిషియల్ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ బెయిర్‌పై విడుదల చేశారు.

శ్రీయుతులు కె. పి. ఆర్. ఎల్లారెడ్డి, శ్రీ పి. వి. తిలక్, శ్రీ ఎస్. విష్ణుకుమార్, శ్రీ ఎల్. నరసింహమూర్తి, విద్యార్థి నాయకులు శ్రీయుతులు సూడా ఇక్బాల్ పాషా, జి. వి. ప్రసాదరెడ్డి, కె. వాగేశ్వరరావు, పి.హెచ్. రవీంద్రనాథ్.

విద్యార్థులు, ప్రజలు రోడ్లపై వాహనాల రాకపోకలను నిలిపివేశారు.

వాహనాలన్నీ రోడ్డుకు కుడివైపునే పోవాలని విద్యార్థులు కొవనోల్లంఘన జరిపించారు.

కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పోస్టాఫీసులు మున్నగు వాటిని మూసివేశారు.

నేడే జిల్లాలో ఊరేగింపు

ప్రకాశం జిల్లా అంతటా ఊరేగింపు రేపు జరుగుతుంది. అందుకోసం సన్నాహాలు చాలా చురుకుగా జరుగుతున్నాయి.

సుమారు రెండు వేల వాహనాలు ఈ ఊరేగింపులో పాల్గొంటాయని. ఊరేగింపులో లక్షలాదిమంది పాల్గొంటారని జిల్లా సంయుక్త కార్యాచరణ సంఘం ప్రకటించింది.

హోటల్స్ అసోసియేషన్స్. ప్రయివేట్ సంస్థలు ఊరేగింపులో పాల్గొనేవారికి అన్నం పొట్లాలు పంపిణీచేయడానికి ఏర్పాటుచేస్తున్నాయి.

తేళ్ళపాడులో సభ

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని కోరుతూ మొన్న పొదిలి తాలూకా తేళ్ళపాడులో పెద్ద బహిరంగసభ జరిగింది.

శ్రీ ఎమ్. శ్రీహరిరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు ఎమ్. రామిరెడ్డి వి. రాజేశ్వరరావు, వి. జోగయ్య ఎమ్ ఎ. శర్మ ప్రసంగించారు.

అనంతర గతులైన ఎన్. జి. ఓ. లకు పొదిలి తాలూకా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ఋణాలు ఇచ్చింది.

ఉద్యమంలో చేరాలని ముస్లిం లెజిస్లేటర్లకు విజ్ఞప్తి

కర్నూలు, జనవరి 31— ఆంధ్ర ముస్లిం అంజుమాన్ నాయకుడు శ్రీ ఎం. హెచ్. ఖాన్, శాసనసభ్యుడు శ్రీ డి. రహమాన్ ఖాన్ మొన్న ఒక వయుక్త ప్రకటనచేస్తూ హైదరాబాద్‌లోవున్న ముస్లిం లెజిస్లేటర్లు స్వంత నియోజక వర్గాలకు వచ్చి ప్రజలతో మెలసి ప్రజా ఉద్యమంలో కలసి ప్రత్యేక రాష్ట్ర సిద్ధికి పాటుపడాలని విజ్ఞప్తిచేశారు.

ప్రజాభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ ప్రజాప్రతినిధులవలె వ్యవహరించారిగాని ప్రజాస్వామ్య విరుద్ధంగా స్వతంత్ర వైఖరితో వ్యవహరించరాదని కూడా వారిని హెచ్చరించారు

ముస్లిం పోదరులు నిరాహారదీక్షలు జరుపుతూ వుంటే కొందరు ముస్లిం లెజిస్లేటర్లు దూరంగా వుంటున్నారని ఓ మిత్రుడు విమర్శించారు.

ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యాన విన్న ఇక్కడ పెద్ద ఊరేగింపు జరిగింది.

శ్రీ కాశి విశ్వనాథం అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలో సాధారణపరిస్థితి నెలకొల్పాలన్న దీక్షతోనే ప్రభుత్వానికి లేఖ విమర్శించారు

ఎటువంటి పదంతులు పనికుండా లక్ష్యం చేరేవరకు ఆందోళనను కొనసాగించవలసిందని ఆయన నాన్ గజిటెడ్ ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

భావి కార్యక్రమం విస్తృతమైన కార్యవర్గం రెండవ తేదీన చిలకలూరిపేటలో సమావేశమవుతుందని హెచ్చరించారు.

ఎన్.కె. దేవమ్మ విజ్ఞప్తి

జిల్లా పరిషత్ మాజీ సభ్యురాలు ఎన్. కె. దేవమ్మ ఒక ప్రకటన చేస్తూ ప్రత్యేక ఆంధ్రకు శాంతియుతంగా ఆందోళన కొనసాగించవలసిందని విజ్ఞప్తి చేశారు.

జిలా పరిపాలన స్తంభన

గ్రామోద్యోగుల స్థాయినుంచి గజెటెడ్ ఆఫీసర్ల స్థాయివరకు ఆందోళన ఆంధ్రోద్యమంలో వుంటూ సమ్మె చేస్తున్నందువల్ల జిల్లాలో పరిపాలన స్తంభించిపోయింది.

జిల్లా కలెక్టరు, పోలీసుఆఫీసర్లు, ఎవరో కొందిమంది రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్లు మినహా ప్రభుత్వోద్యోగు లెవరూ ఆఫీసులకు వెళ్ళడంలేదు.

తమ వ్యాపారం తగ్గిపోయిందని లారీలు, బస్సుల యజమానులు ప్రకటించారు.

ఆందోళనతో ఆహార ధాన్యాల ధరలు పెరిగిపోయినాయి.

సంగీత విద్వాంసుడు శ్రీ రామ్నాడ్ కృష్ణన్ మృతి

మద్రాసు, జనవరి 31— ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసుడు శ్రీ రామ్నాడ్ కృష్ణన్ మొన్న సాయంత్రం ఇక్కడ ఒక నర్సింగ్ హోంలో మృతిచెందారు. ఆయన వయస్సు 53 సంవత్సరాలు. శ్రీ కృష్ణన్ భార్య, ఇద్దరు కుమారులు వున్నారు. శ్రీకృష్ణన్ మొన్న హృద్రోగానికి లోనుకాగా ఆయనను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చారు.

ఆయన ఇక్కడ కర్ణాటక సంగీత కళాశాలలో అధ్యాపకులుగా వున్నారు. శ్రీ కృష్ణన్ కొంత సంవత్సరాల క్రితం అమెరికా వెళ్ళి అక్కడి (విదేశీ) విద్యార్థులకు సంగీత శిక్షణ యిచ్చారు.

కాకినాడలో పూర్తి బంద్

రాజోలులో ఇద్దరువిద్యార్థినాయకుల ఇళ్లుసోదా: డైనమైట్, తదితర విధ్వంసకసామగ్రి పట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, జనవరి 31— స్థానిక కార్యాచరణ సంఘంచేసిన పిలుపుపై కాకినాడలో జనవరి 26 వ తేదీన పూర్తి బంద్ జరిగింది. వ్యాపారసంస్థలు, సినిమాహాళ్ళు, హోటళ్ళు, మార్కెట్లు, చిల్లరదుకాణాలు మూసివేశారు. బస్సులు నడవలేదు.

మామూలుగా ఏటా జరిగే ప్రభుత్వ కళాశాల మైదానానికి మారుగా పోలీసు పెరేడ్ గ్రౌండ్సులో రిపబ్లిక్ దినోత్సవం ఉత్సాహరహితంగా జరిగింది. కేవలం 40 మంది పోలీసు అధికారులు, పోలీసులు హాజరయారు జిల్లా కలెక్టరు శ్రీ రజా తాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, వందనం స్వీకరించారు.

జిల్లాపరిషత్తు భవనంపై జై ఆంధ్ర పతాకం

జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణరావు, పరిషత్ భవనంపై జై ఆంధ్ర పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెసు భవన్‌కు ఎదురుగావున్న టౌన్‌హాల్ పైదానంలో పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి. రామచంద్రరావు జై ఆంధ్ర పతాకాన్ని ఎగురవేశారు.

విద్యార్థి నాయకుల ఇళ్ళు సోదా

24, 25 తేదీలలో రాత్రిపూట కర్ఫ్యూ విధించారు. ప్రభుత్వ మిల్క్ బూత్‌ల దగ్ధంచేయడంవంటిసంఘటనలుమినహాయిస్తే 25, 26 తేదీలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు. రాజోలులో తాలూకా పోలీసులు ఇరువురు విద్యార్థి నాయకులు శ్రీ దారవరెడ్డి, శ్రీవివాస మూర్తి అనివారాయణ, శ్రీ జగిత సత్యనారాయణల ఇళ్ళను సోదా చేశారు. శ్రీ అనివారాయణ ఇంటినుంచి 24 డైనమైట్లను, ఫ్యూజులను, శ్రీ సత్యనారాయణ ఇంటినుంచి 49 డిటోనేటర్లను స్వాధీనం చేసుకున్నారు. వారిరువురినీ పోలీసులు అరెస్టుచేసి, ఇంకా తదితర ఆందోళనకారుల ఇళ్ళను కూడా సోదా చేశారు.

భువ్వంలో పూర్తి బంద్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

భువ్వం, జనవరి 31— తెలంగాణా ప్రజాసమితి విజ్ఞప్తిపై విన్న భువ్వంలో పూర్తి బంద్ జరిగింది. అన్ని ఆఫీసులు, దుకాణాలు, మార్కెట్లు, సినిమా హాల్స్ మూసివేశారు. బస్సులు తిరుగలేదు పట్టణం ప్రశాంతంగా వుంది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సవరణ నోటీసు నెం. 20/డి4/72 తేదీ 26-12-72

ఈ ఆఫీసునుండి ది 17-11-72 వ జారీచేయబడిన చిట్ టెండరు నోటీసు నెం. 19/డి4/72 నకు పాక్షికముగా ఈ క్రింద ఉదహరించిన పనులకు ఈ క్రింది మార్పులు చేయడమైనది.

వరుస నెం. 19 తేదీ 17-11-72	పని పేరు	టెండర్లు స్వీకరించుటకు మొదట నిర్ణయించిన తేదీ	టెండరు స్వీకరించుటకు పొడిగించిన తేదీ
1.	మెయిన్ వర్కు : జాతీయ రహదారి నెం. 5 లో విశాఖపట్టణం-భువనేశ్వరం రోడ్డు కి.మీ. 41-200 నుండి 66-365 వరకు (మైలు 520/0 నుండి 532/0 వరకు మద్రాసు-కలకత్తా రోడ్డు) బలపర్చుట మరియు వెడల్పు చేయుట.	5-1-73	12-2-73
	సబ్ వర్కు : పైన చెప్పబడిన కి.మీ. లలో ఇరుకుగానున్న మరియు బలహీనమైన కల్వర్టులు పునర్నిర్మాణము.		
2.	మెయిన్ వర్కు : జాతీయ రహదారి నెం. 5 లో మైలు 532/0 నుండి 544/0 వరకు(కి.మీ. 66.365 నుండి 85.915 వరకు బలపర్చుట మరియు వెడల్పు చేయుట.	5-1-73	12-2-73
	సబ్ వర్కు : పైన చెప్పబడిన కి.మీ. లలో ఇరుకుగానున్న మరియు బలహీనమైన కల్వర్టులు పునర్నిర్మాణము.		

టెండరు దరఖాస్తులు స్వీకరించుటకు కడవటితేదీ 9-2-73.
టెండరు పెడ్యూళ్ళు ది. 8-2-73 నుండి 10-2-73 వరకు ఇవ్వబడును.
తక్కిన షరతులు యథాతథముగా మండగలవు.

పి. ఎతిరాజులు,
సూపరింటెండింగు ఇంజనీరు.
రోడ్లు-భవనముల శాఖ.
జాతీయ రహదారి సర్కిలు
విశాఖపట్టణం-2

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ప్రజాపనులు (రహదార్లు-భవనములు) శాఖ

చిట్ టెండరునోటీసు నెం. 21/డి4/72 తేదీ 1-1-73

సీలువేసిన టెండర్లు వసూలుకాబడిన 1, 2 మరియు 3వ తరగతి కంట్రాక్టర్ల వద్దనుండి పేరుపొందిన పత్రములనుండి ఈ క్రింద తెలుపబడిన పనికి లమ్ సమ్ కాంట్రాక్టు వద్దతిపై రహదార్లు-భవనముల శాఖ, ఎన్. హెచ్. సర్కిలు, విశాఖపట్టణము సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసునందు ది 21-2-73 మధ్యాహ్నము 3.00 గం॥ వరకు తీసుకొనబడును. మరియు అదే రోజున మధ్యాహ్నము 3.30 గం॥కు టెండర్లు తెరువబడును.

వరుస నెంబరు	పని పేరు	ప్రథమ దరావత్తు సొమ్ము	టెండర్ల స్వీకరణ తేదీ	టెండర్ల పెడ్యూళ్ళు అమ్మే తేదీ	టెండర్ల పెడ్యూళ్ళు స్వీకరించు తేదీ	టెండర్ల పెడ్యూళ్ళు తెరువు తేదీ
1.	జాతీయ రహదారి నెం 5 లో విశాఖపట్టణం-భువనేశ్వరం రోడ్డు కి.మీ. 209-500 నుండి 216-360 వరకు (మైలు 620/6 నుండి 625/0+96 మద్రాసు-కలకత్తా రోడ్డు) బలపర్చుట మరియు వెడల్పు చేయుట వేడి మిశ్రమ పద్ధతి (జాబ్ నెం. 500. ఎహెచ్ 5)	రూ॥ -5.000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) నేషనల్ హైవేస్ ఎగ్జిక్యూటివ్ డివిజను, పెద్దాపురం.	రూ॥ 103	13 నెలల
2	జాతీయరహదారి నెం. 5 లో విశాఖపట్టణం-భువనేశ్వరం రోడ్డు కి. మీ. 216-360 నుండి 224-000 వరకు (మైలు 625/0 నుండి 629/7 మద్రాసు-కలకత్తా రోడ్డు) బలపర్చుట మరియు వెడల్పు చేయుట (మెటలింగ్ మినహా వేడి మిశ్రమ పద్ధతి బి. టి.) (జాబ్ నెం. 457 ఎహెచ్ 5)	18.000 — డిటో —		103	? నెలలు

టెండరుపెడ్యూళ్ళకొరకు దరఖాస్తులు తేదీ 9-2-73 సాయంత్రం 5.00 గంటల వరకు తీసుకొనబడును. దరఖాస్తులలో టెండరు పెడ్యూలు ఖరీదు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఖాతాకు "P.W. III O.R." పద్దునకు జమకట్టిన చలానా మరియు కంట్రాక్టరు యొక్క రిజిస్ట్రేషను దాఖలా జతపరచవలెను. పెడ్యూళ్ళు 14-2-73 నుండి 16-2-73 తేదీ వరకు ఈ సర్కిలు కార్యాలయములో ఇవ్వబడును. టెండరు పెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు. టెండరు పెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడవు. ఈ క్రింది సంతకముదారు ఏ టెండరుగాని లేక అన్ని టెండర్లుగాని ఏ కారణము తెలుపక నిరాకరించు అధికారము కలిగియుండును.

పి. ఎతిరాజులు.
సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్ & బి).
నేషనల్ హైవేసు సర్కిలు, విశాఖపట్టణం-2

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

నా భర్తగారైన బొమ్మారెడ్డి వెంకటరెడ్డి (పామర్రు ఎందాయతీ మాజీ అధ్యక్షులు) గారు సుమారు 6 మాసముల పైనుండి పక్షవాతముచే బాధపడుచూ అవయవములు చచ్చుబడి, నోఁమాట పడిపోయి మంచములోనే యున్న అవకాశమును తీసుకొని నా ఓరోదులున్నూ, స్వార్థపరులున్నూ అయిన కొందరు వారి అనంతరం ఏకైక వారసురాలనైన నాకు వారి యావదాస్థులయందు గల హక్కులను భంగపరచి తాము అక్రమ లాభమును పొందుటకు కొన్ని కాగితములను సుమారు 6 మాసముల పైనుండి అవస్థారక స్థితిలో వున్న నా భర్తగారి వద్ద నుండి పొందయత్నించుచున్నారు. అట్టి కాగితములేవియు చెల్లనేరవనియు, నా భర్తగారికిగల యావత్తు స్థిరచరాస్తులలో వారికిని, వారి జీవితానంతరం నాకును తప్ప అన్యులకెవ్వరికిని ఎట్టి హక్కులు సిద్ధించనేరవనియు ఇందు మూలమున తెలియజేయడమైనది.

బొమ్మారెడ్డి బుల్లెమ్మ భార్య,
పామర్రు.

బహిరంగ ప్రకటన

వీరేందర్ బహదూర్ సహగల్,
బి. ఎ. ఎల్.ఎల్.బి., అడ్వకేట్,
చిరాగ్ అలీ లేన్, హైదరాబాద్,
ఆంధ్రప్రదేశ్.

"కరీంనగర్ సబ్ జడ్జి కోర్టులో ఇ పి. 52/71 లో దాఖలుచేసిన ఇ. ఏ. 88/12 పెండింగులోవున్నదని ప్రజలందరికీ తెలియజేయడమైనది. 1973 ఫిబ్రవరి 17 వ తేదీన ఈ కేసును తిరిగి విచారిస్తారు.

2. ఇ. పి. ప్రొసీడింగ్సులో డిక్రీ హోల్డరు పేరు శ్రీ బచువల దత్తాత్రి అయిన 1972 మే నెలలో నిస్సంతుగా మరణించారు. చనిపోయిన బచువల దత్తాత్రికి నా క్లయింటుఅయిన శ్రీ బచువల రాజన్ షా నిజ

35 వేల ఎకరాల దాళ్వా వరి పైర్లకు నీటి ఎద్దడి

మొగల్తూరు సమితి రైతుల ఆందోళన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసాపురం, జనవరి 31— పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు పంచాయతీ సమితి సుమారు 35 వేల ఎకరాలలో సాగు చేసిన దాళ్వాపరిస్థితి, రవాణా సౌకర్యాలు లేక పశాలంలో ఎరువులు సరఫరా కానందున నీటి ఎద్దడివల్ల పంటకు తీవ్రనష్టం కలిగినదని, రైతాంగం మొదటి పంట కూడా అకాల వర్షాలవల్ల దెబ్బతిని, సర్వనాశనమయి నిస్సహాయులయ్యారని సమితి ప్రెసిడెంట్ శ్రీ చేగొంది సత్యనారాయణ మూర్తి నేడొక ప్రకటనలో తమ తీవ్రమైన ఆందోళనను వ్యక్తంచేశారు.

ఇందుకుతోడు, కాల్వశివారుప్రాంతం పొలాలకు, జనవరిలోనే నీరు సరఫరా కాకపోవడంతో రైతులు నిరాహారులైనారని ఫిబ్రవరి, మార్చి నెలలలో, పనిక్ నడ్కు శాఖాధికారులు తగు శ్రద్ధ గైకొని నీటి సరఫరా చేయకుంటే రైతులు పంటనుండని కారణంగా పెక్కు ఇక్కట్లకు లోనయ్యే ప్రమాదం రాగలదని, ప్రభుత్వం వెంటనే తగు చర్యలు గైకొనవలెనని రు. సంవర్పంగా శ్రీ సత్యనారాయణమూర్తి విజ్ఞప్తి చేశారు.

"నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలో ఈ సంవత్సరం సారవా పైరులన్నీ కనిపిని ఎరుగని అనావృష్టి కారణంగా పాడైనాయి. నీరు అందని ప్రాంతాలకు, అవకాశం, అవ్వకుండి పంటలలో నాట్లు పడ్డ భూములలో ఎకరాకు సగటున 15 బస్తాల కన్నా ధాన్యం రాలేదు. కొందరికి ఈ పంటలో పెట్టుబడిగా ఇర్చుబడిన డబ్బు మరికొందరికి ఇర్చులు కూడా రాలేదు.

జనుబాడిత రైతాంగం, ముఖ్యంగా నరసాపురం తాలూకా ఆయకట్టు రైతాంగం తన బాధలను తనలోనే ఇముడ్చుకొని, కొత్తవసరులు ప్రోదిచేసుకొని, రాబోయేకాలంలో వరిసాగు నాటారు. ప్రత్తిని సాగుచేశారు. హైబ్రిడ్ వంగదాలు, అముదాలు వగైరా పంటలను సాగు చేశారు.

కాని ప్రస్తుతం రైతులు మార్చి ఒకటవ తేదీతో నాగార్జున సాగర్ కాల్వలు మూసివేస్తారని వివిధ వర్గాల ద్వారా తెలుసుకొని ఆందోళన చెందుతున్నారు.

ఇటు రైతుల కడగండ్లు తప్పించాలన్నా, అటు ఆదికోత్పత్తిని పెంచాలన్నా ఈ సంవత్సరం ప్రభుత్వంవారు ఏప్రిల్ ఒకటవ తేదీవరకన్నా సాగర్ నీటి పారుదల సౌకర్యాన్ని విరిగా కల్పించాలి. లేదిపోతే రైతాంగం అనేక ఇబ్బందులకు లోనౌతున్నది.

ఈ తక్షణావశ్యకతను ప్రభుత్వం గమనించి రైతాంగ శ్రేయస్సుకు, అధికోత్పత్తికి అనుగుణంగా ఏప్రిల్ నెల మొదటివరకన్నా సాగర్ జలాలను ఉపయోగించుకునే అవకాశం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాను."

శ్రద్ధాంజలి

అకాల మరణం పొందిన S. V. S. ఫిలిమ్స్ అధినేత, విజయవాడ - లక్ష్మి టాకీస్ పార్టనర్, సహృదయులు అయిన శ్రీ మిద్దె జగన్నాథరావుగారి మా వినయపూర్వక శ్రద్ధాంజలి.

ఇట్లు,
యాజమాన్యం — సిబ్బంది,
తారకరామా ఫిలిమ్స్, తారకరామా ఎడ్వర్టయిజర్స్,
తారకరామా ఫైనాన్స్ కార్పొరేషన్.

గుంటూరులో తిరుపతి దేవస్థానంవారి కళ్యాణమండపానికి శ్రీ జి. రంగరాజు ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి చిత్రం

వెంకటగిరి స్టేషన్‌కు నిప్పు పెట్టడానికి యత్నం

పోలీసులచే లాఠీఛార్జి, గాలిలోకి కాల్పులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, జనవరి 31— ఇక్కడకు 50 మైళ్ళ దూరంలో వున్న వెంకటగిరి రైల్వే స్టేషన్‌కు నిప్పు పెట్టడానికి సుమారు 11.30 గంటలకు కొంతమంది యత్నించారు.

అక్కడవున్న సాయుధ పోలీసులు సకాలంలో జోక్యం చేసుకోనడంతో వారి ప్రయత్నం విఫలమైనది.

దాదాపు 500 మంది రైల్వేస్టేషన్‌లో ప్రవేశించి కిరోసిన్ డబ్బాలు సేకరించారు. రైల్వేస్టేషన్‌కు నిప్పు పెట్టకుండా నిరోధించడానికి పోలీసులు లాఠీచార్జి చేశారు.

దానితో జనసమూహం దానిపై రాళ్ళు రువ్వారు, అప్పుడు పోలీసులు గాలిలోకి కాల్పులు జరపడంతో జనసమూహం చెదరిపోయారు.

జనవరి 28 వ తేదీ రాత్రి ఇక్కడ జరిగిన బహిరంగసభకు శ్రీ అలపాటి బలరామమూర్తి అధ్యక్షత వహించారు. సభలో శ్రీ టి. రామాచార్యులు (జనసంఘ్ రాష్ట్ర శాఖ సంయుక్త కార్యదర్శి) శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ ఎస్. రవీంద్రనాథ్‌లాలీ మాట్లాడారు.

చీరాల స్టేషన్‌వద్ద ఆంధ్రోద్యమకారుల పికెటింగ్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, జనవరి 31— ఆంధ్ర సేన చీరాల శాఖ ఆధ్వర్యాన ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సాయంత్రం 5 గంటలనుంచి రాత్రి 8 గంటలవరకు ఇక్కడ రైల్వేస్టేషన్‌వద్ద పికెటింగు జరిగింది. ఈ పికెటింగు ఫలితంగా స్టేషన్ కార్యాలయంలోని కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడింది. అసిస్టెంట్ స్టేషన్ మాస్టరు స్టేషన్ మాష్టరిల క్యాబిన్లు, బుకింగ్ ఆఫీసులకు తాళాలు వేయడం జరిగింది.

చీరాల నుంచి రవాణా అయ్యే చేపలు, ఆహార ధాన్యాలకు సంబంధించిన బుకింగులు గత నాలుగు రోజులుగా నిలిచిపోయినవి.

బహిరంగసభ

ఆంధ్ర సంరక్షణ సమితి ఆధ్వర్యాన

"మహిళా ప్రదర్శనను జయప్రదం చేయండి"

ప్రజలకు విజయవాడ జాతీయ ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 31— పట్టణ కార్యాచరణ సమితిసిలువునసరించి వి.డబ్ల్యు.డి. గ్రౌండ్సు నుంచి ఫిబ్రవరి ఒకటవ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరే శ్రీల ప్రదర్శనలో విజయవాడ పట్టణం పరిసర ప్రాంతాలలోని ఉపాధ్యాయులెల్లరు పాల్గొని ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు జరుగుతున్న ఉద్యమానికి జయప్రదం చేయవలసినదిగా పట్టణ నేషనల్ టీచర్స్ యూనియన్ సెక్రటరీ శ్రీ విళ్ళ వెంకటేశ్వరరావు నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయుల సమ్మె

విజయవాడ, జనవరి 31— ఆంధ్ర టీచర్సు యూనియన్ కమిటీ సారథ్య సంఘంవారు మొన్న గుంటూరులో నిర్వహించిన నిర్ణయాన్ని అనుసరించి ఉపాధ్యాయులెల్లరు ఫిబ్రవరి రెండవ తేదీనుంచి జరుగనున్న సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదంచేసి ప్రత్యేకాంధ్ర సాధనకు తోడ్పడవలసిందిగా ఉపాధ్యాయులను రాష్ట్రజిల్లా నేషనల్ టీచర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ విళ్ళ వెంకటేశ్వరరావు, విజయవాడ పట్టణ జాతీయ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు మహ్మద్ ఇబ్రహీం నేడొక ప్రకటనలో ఉపాధ్యాయులను కోరారు.

జెండా ఆవిష్కరణ

విజయవాడ, జనవరి 31— కాకాని యువజన సంఘం నిర్వహించేవారి ఆధ్వర్యాన చెడుకుపల్లివారి వీధిలో మొన్న 'జై ఆంధ్ర' జండాను డాక్టరు పై. మదుసూదనరావు ఆవిష్కరించారు. పట్టణ స్థానిక ప్రముఖ న్యాయవాది శ్రీ చెడుకుపల్లి బట్టాధి రామయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ కొలిపు అంజయ్య ఇటీవల విధించిన కర్ఫ్యూ సమయంలో సి. ఆర్. పి. వారు తమ విధిలోని ఇండ్లలోకి అకారణంగా ప్రవేశించి జరిపిన దుండగాలను వివరించారు.

సభలో సర్వశ్రీ జంధ్యాల విశ్వనాథం, పాటిబండ రాజేశ్వరశర్మ, లక్కరాజు నరసింహారావు, పైరపు సింహాచలం, బొడవరపు రాఘవాచారి, యుల్లావజ్ఝల మాధవరావు, బొద్దిపాటి కాంభవ కృష్ణమూర్తి, కుమారి ఉష ప్రభృతులు ప్రసంగించారు.

రజకుల ఊరేగింపు

విజయవాడ, జనవరి 31— స్థానిక హనుమాన్ పేట రజక కోఆపరేటివ్ అవరణనుంచి విజయవాడ రజకజన సేవాసంఘం

"ఆంధ్ర విభజనతప్ప మరొకమార్గం లేదు"

సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఫెర్నాండెజ్ ప్రకటన

మద్రాసు, జనవరి 31— ఆంధ్రప్రదేశ్ విభజనతప్ప మరోమార్గం లేదని తెంగాణా, ఆంధ్రప్రజలు కలసిమెలసి పనిచేయాలని సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు జార్జి ఫెర్నాండెజ్ నిన్న ఇక్కడ చెప్పాడు.

ఆ తర్వాత ఆంధ్ర రాష్ట్రం మరొకసారి చీలవచ్చునని, రాయలసీమ ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్నారని తాను వ్యక్తిగతంగా అభిప్రాయపడుతున్నట్టు శ్రీ ఫెర్నాండెజ్ పత్రికల వారితో చెప్పారు.

ప్రధాని విధానాలవల్ల ఏర్పడిన ఆర్థిక సంక్షోభమే ఆంధ్రలో సంక్షోభానికి ప్రధాన కారణమని ఆయన విమర్శించారు.

ఈ ఆందోళనను "వాస్తవిక దృష్టితో పరిశీలించకపోతే" వెనుకబడిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని వస్తున్న ఫిర్యాదులు. మున్ముందు పూర్వపు తూర్పు పాకిస్తాన్‌లో వచ్చిన ఆందోళనవంటి దాటికి దారితీయగలవన్న అభిప్రాయాన్ని ఫెర్నాండెజ్ వెలిబుచ్చారు.

మైసూర్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలోకూడా విభజనను ఆందోళనలు తప్పవని ఆయన అన్నాడు.

తెనాలిలో జిల్లా విద్యార్థి ప్రతినిధుల సమావేశం

గుంటూరు, జనవరి 31— గుంటూరు జిల్లా విద్యార్థి కార్యాచరణ సమితి కన్వీనరు శ్రీ ఆర్. వీరాంజనేయరెడ్డి ఇలా తెలుపుతున్నారు:

"ఉద్యమం తీవ్రతరం చేయడానికి, తదితర కార్యక్రమాలను రూపొందించడానికి అందరు ఫిబ్రవరి 6వ తేదీ తెనాలిలో జరుగు విద్యార్థి ప్రతినిధుల సమావేశానికి హాజరు కావలసినదని విజ్ఞప్తి చేస్తున్నాను. సమావేశం 'రెడ్‌క్రాస్ బిల్డింగ్'లో జరుగగలదు."

ఆర్థ్యాన మొన్న గొప్ప ఊరేగింపు జరిగినది ఊరేగింపులో ముందు ఏటీ కాంగ్రెస్ కార్యాచరణ సమితి అధ్యక్షులు జనాబ్ షేక్ పంటా సాహెబ్ "జై ఆంధ్ర" జండాను ఆవిష్కరించారు. సంఘం ప్రెసిడెంటు క్రొత్తపల్లి నరసింహమూర్తి అధ్యక్షతన సభ జరిగినది.

సభలో శ్రీయుతులు మల్లెల శ్రీరామమూర్తి, డాక్టరు శ్రీ శిరివెళ్ళ నరసింహారావు, కామరాజు అదినారాయణశర్మ, శిరిపురపు కోటేశ్వరరావు, మల్లంపల్లి దుర్గారావు గంటూరు వెలలనుంచి జరుగుతున్న రాష్ట్రోద్యమాన్ని వివరించారు.

విజయవాడలో ఎన్. జి. ఓ. లపికెటింగ్

ఆకాశవాణి ఎదుట

విజయవాడ, జనవరి 31— ఆకాశవాణి కేంద్రం ఎదుట నిన్న పశ్చిమ కృష్ణాజిల్లా ఎన్. జి. ఓ. ల సంఘం కార్యదర్శి శ్రీ దాలి నాయుడు నాయకత్వాన మహిళా ఉద్యోగులతో సహా 35 మంది కార్యకర్తలు పికెటింగ్ జరిపి అరెస్టయ్యారు. "ఆకాశవాణి అసత్యవాణి" అంటూ వారు నినాదాలు చేశారు.

అరెస్టయినవారు శ్రీయుతులు కె. దాలి నాయుడు, వి. గోపాలరావు, గొంది వెంకటేశ్వరరావు, శ్రీమతి ఎస్. పరిపూర్ణ, దూన్సీ మరి ఇతరులు.

హిందీ చిత్ర ప్రదర్శన వాయిదా

విద్యార్థి కార్యాచరణసంఘం ప్రకటన

విజయవాడ, జనవరి 31— స్థానిక ఉర్వశి థియేటర్‌లో రేపు గురువారంనాడు ప్రదర్శింపబడవలసి వున్న "ఏ గురిస్తాన్ హమారా" అనే హిందీ చిత్రం విద్యుదాఘాతం వాయిదా పడిందని, దాని ప్రీమియర్ షో కూడా వాయిదాపడిందని. ప్రదర్శన తేదీని తర్వాత తెలియజేయగలమని విద్యార్థి కార్యాచరణ సంఘం ప్రకటించింది.

ప్రకటన

పోస్టల్ సౌకర్యములు సరిగా లేనందువల్ల ఫిబ్రవరి నెల తాలూకు ఇంటిమేషను కార్డులు విజయవాడ, గుంటూరు మరియు విశాఖపట్నం బ్రాంచీలనుండి పంపలేకపోయినాము. కావున సభ్యులెల్లరూ తమ తమ వాయిదా మొత్తములను ఆఫీసుకువచ్చి తెలిసికొని ఈ నెల 5వ తేదీలోగా చెల్లించవలసినదిగా కోరుతున్నాము. ఈ అసౌకర్యము కల్గినందులకు విచారించుచున్నాము.

మార్గదర్శి
చిట్ ఫండ్ ప్రయివేట్ లిమిటెడ్
విజయవాడ — గుంటూరు — విశాఖపట్నం

చౌక ధరలకు నాణ్యమైన బట్టలు

రోజువారీ వాడుకకు — మల్లులు, కోరాలు, లాంగ్‌క్లాత్‌లు, తెలుపు, కాకి, బ్లూ డ్రిల్లులు కేస్మెంట్లు, షర్టింగులు, కోటింగులు చొక్కాలు, చీరలు సరసమైన మిల్లు ధరలకు లభించును.

లక్ష్మి జనరల్ స్టోర్స్
బీ సెంటరు రోడ్డు విజయవాడ-2.



రాజమండ్రి — మినర్వా & కుమారి ★ తెనాలి "రత్నా టాకీస్" లో ఫిబ్రవరి 1, 2, 3, 4 తేదీలలో ఉదయం ఆటలు మాత్రమే ప్రదర్శించబడును.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao